జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 342 | హైదరాబాద్, అక్టోబరు 02 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## కేసీఆర్ పాలనా..!

హుజురాబాద్ లో .. గెలిచేది ఎవరు..?

# ఈటెల ధిక్కార స్వరమా..!

- బిజెపి, టిఆర్ఎస్ లకు ప్రతిష్టాత్మకంగా మారిన ఉప ఎన్నిక
- సంక్షేమ, అభివృద్ధితో పక్కా వ్యూహంతో రంగంలోకి దిగిన కేసీఆర్
- ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత, ప్రజల అసంతృప్తిని ఓట్లుగా మార్చుకోవాలని చూస్తున్న బీజేపీ
- ఆచితూచి అడుగులు వేస్తున్న కాంగ్రెస్
- కెసిఆర్ వర్సెస్ ఈటేల గా చూస్తున్న ప్రజలు



హైదరాబాద్, ప్రజాపాలన బ్యూరో , అక్టోబర్ 01 : తెలంగాణ వచ్చిన తర్వాత అనేక ఉప ఎన్నికలు వచ్చాయి, కానీ ఎక్కడ కూడా హుజురాబాద్ ఉప ఎన్నిక అంతా ప్రతిష్టాత్మకంగా జరగలేదు. నిజానికి శాసనసభ్యుడు మరణిస్తే లేదా మరే ఇతర కారణాల వల్ల అభ్యర్థి తొలగి పోవడం వలన ఉప ఎన్నిక వస్తుంది. కానీ హుజురాబాద్ ఎన్నిక వచ్చిన తీరు , సందర్భం వేరు. మంత్రులను కేసీఆర్ పట్టించుకోవడంలేదని, బానిస భవన్లో సభ్యులుగా మారామంటూ దిక్కార స్వరం పార్టీ అంతర్గతంగా రగులుతున్న సమయంలో పలువురు నాయకుల అసంతృప్తి బయటికి వచ్చింది. దీంతో తనను ప్రశ్నించడాన్ని సీరియస్ గా తీసుకున్న కేసీఆర్ దిక్కార గోంతుకలను (మిగతా 2లో..)

హుజురాబాద్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాలలో పెను సంచలనం రేపుతోంది. కెసిఆర్ స్వయంకృతాపరాధం వల్ల కొని తెచ్చుకున్న ఈ ఉప ఎన్నిక రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంది. ఐతే టిఆర్ఎస్ శ్రేణులు ఒప్పుకోలేక పోయినా...! ఈ ఉప ఎన్నికను ఈటెల రాజేందర్ వర్సెస్ కేసీఆర్ గా తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా బీజేపీ టీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

# మిషన్ భారత్ 2.0 లక్ష్యం ఇదే..

## స్వచ్ఛ నగరాలుగా మార్చడమే ధ్యేయం: ప్రధాని మోడీ




న్యూఢిల్లీ, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:నగరాలను చెత్త రహితంగా మార్చడమే స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 లక్ష్యం అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. నగరాలన్నింటిలో నీటి సంరక్షణ కోసం చర్యలు చేపట్టినట్లు మోడీ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0, అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 పథకాలకు శుక్రవారం ప్రధాని మోడీ శ్రీకారంచుట్టారు. న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0, అమృత్ 2.0 కార్యక్రమాలతో పట్టణీకరణ వేగవంతమవుతుందని తెలిపారు. నగరాలను చెత్త రహితంగా మార్చడమే స్వచ్ఛభారత్ మిషన్ 2.0 లక్ష్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# హుజురాబాద్ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల..



హైదరాబాద్,అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న నోటిఫికేషన్ విడుదల కానుంది. తెలంగాణలోని రాజకీయ పార్టీలన్నీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హుజురాబాద్ ఉపఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం దీనికి సంబంధించి షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేసింది. మాజీమంత్రి ఈటల రాజీనామాతో హుజురాబాద్‌లో ఉప ఎన్నికల అనివార్యమైన సంగతి తెలిసిందే. బీజేపీ తరపున ఈటల రాజేందర్, టీఆర్ఎస్ తరపున గెల్లు శ్రీనివాస్ యాదవ్ బరిలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. మరోవైపు ఏపీలోని బద్వేల్ నియోజకవర్గ ఉపఎన్నికకు కూడా ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.

## పంచాయతీరాజ్ కొత్త చట్టంతో..

# గ్రామీణ వ్యవస్థ బలోపేతం

హైదరాబాద్, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: నూతన పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. కొత్త చట్టానికి అనుగుణంగా నిధుల పంపిణీ, విడుదల జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ శాసనసభలో ప్రసగించిన ముఖ్యమంత్రి.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు చురకలంటించారు. సర్పంచ్‌ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంటే ఆశ్చర్యమేస్తోందన్న సీఎం.. గత ప్రభుత్వాల హయాంలో గ్రామ పంచాయతీలను, సర్పంచ్‌లను పట్టించుకోలేదు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్పంచ్‌లకు స్వేచ్ఛ ఇచ్చి, స్థానిక సంస్థలకు అన్ని

## శాసనసభలో సీఎం కేసీఆర్



హక్కులు కల్పించామని సీఎం గుర్తు చేశారు. శాసనసభలో సభ్యులు సత్యదూరమైన విషయాలు మాట్లాడారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. పల్లె, పట్టణ ప్రగతిపై స్వల్పకాలిక చర్చ కాదు.. దీర్ఘకాలిక చర్చ పెట్టండి అని స్పీకర్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీ నిలబట్టుకోవడంలో ముందుంటామన్నారు. గ్రామీణాభివృద్ధిపై దృష్టి పెట్టామన్న సీఎం.. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలకు నిధులు ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. నూతన పంచాయతీరాజ్ చట్టంలో ఆ ప్రస్తావనే లేదు. ఆ చట్టం ప్రకారమే నిధుల పంపిణీ, విడుదల జరుగుతుందన్నారు. సర్పంచ్‌లకు సర్వ స్వేచ్ఛ ఇచ్చామన్నారు. సర్పంచ్‌లకు అన్ని హక్కులు కల్పించామన్నారు. పన్నులు వసూలు చేసుకునే బాధ్యతను స్థానిక సంస్థలకే (మిగతా 2లో..)

## తెలుగు అకాడమీ నిధుల గోల్‌మాల్ కేసులో ఇద్దరు అరెస్టు

హైదరాబాద్,అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు అకాడమీ నిధుల గోల్‌మాల్ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మస్తాన్ వలీ, ఏపీ మర్కంటైల్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ మేనేజర్ పద్మావతి అరెస్టయ్యారు. తెలుగు అకాడమీకి చెందిన నిధుల్లో మొత్తం రూ. 70 కోట్లు మాయమైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కేసుపై నియమించిన త్రిసభ్య కమిటీ నివేదిక సిద్ధమైందని, శనివారం నాడు ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు తెలిపారు. తెలుగు అకాడమీకి మొత్తం 11 బ్యాంకుల్లో 34 ఖాతాలు ఉన్నాయి. వీటిలో కెనరా బ్యాంకు చందానగర్ బ్రాంజి నుంచి రూ. 8 కోట్ల డిపాజిట్ విత్‌డ్రా అవడంతో బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యూనియన్ బ్యాంకులోని నిధులు కూడా మాయమైనట్లు తేలడంతో అకాడమీ అప్రమత్తమైంది. నిధులు గోల్‌మాల్ చేయడంలో బ్యాంకు అధికారుల పాత్ర కూడా ఉందని అనుమానించి, పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: రేవంత్‌రెడ్డి



నల్లగొండ,అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాలో మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలనతో అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతోందని, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా వర్గ విభేదాలు లేకుండా ఐక్యంగా పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవడం ఖాయమని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

bahujan bazaar బహుజన్ బజార్ bahujan bazaar
www.bahujanbazaar.in




మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మి భాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరుగకుండా ఇంటినుండే కొరుకున్న పుస్తకాన్ని ఇంటివద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది. తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది.
- మనవాళ్ళ బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజనాభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలల్లో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది.
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచయినలు చేసారో సులభంగా ఒకేచోట తెలుస్తుంది.
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మకత అభివృద్ధి (Research and Development) సాధ్యం అవుతుంది.

ఉచితం: రూ. 1000/- తో సభ్యత్వం తీసుకున్నవారికి సంవత్సర కాలములో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ. 500/-లకు పైన కొనగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం.
ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి, బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె. శివ భాగ్యారావు బహుజన IRS-VRS
ఛైర్మన్, స్నేహ గ్రూప్స్

# మిషన్ భారత్ 2.0 లక్ష్యం ఇదే..

(మొదటి పేజీ తరువాయి)

. రెండవ దశతో సీవేజ్ మేనేజ్మెంట్‌పై కూడా దృష్టి సారించామని.. నగరాలన్నింటిలో నీటి భద్రతా చర్యలు కూడా చేపడుతామని తెలిపారు. దీనిలో భాగంగా బురద నీరు చెరువుల్లో చేరకుండా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడం, సెప్టిక్ ట్యాంకులను నిర్మించడం లాంటివి చేపట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందుకోవడంలో స్వచ్ఛభారత్ మిషన్ 2.0 కీలకంగా నిలుస్తుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రట్టణాభివృద్ధితో సమానత్వం సాధ్యమని.. దానికోసం ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ లో భాగంగా నగరాల్లో ఉన్న చెత్తను ప్రాసెస్ చేసి తొలగించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో ఉన్న ఓ గార్బేజ్ ప్రదేశాన్ని మొదటగా శుభ్రం చేయనున్నట్లు మోడీ తెలిపారు. ప్రతిరోజూ దేశంలో లక్ష టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. 2014లో స్వచ్ఛభారత్ మొదలు పెట్టిన సమయంలో కేవలం 20 శాతం మాత్రమే చెత్తను శుద్ధి చేసేవారని, ఇప్పుడు 70 శాతం చెత్తను శుద్ధి చేస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2014లో భారతదేశాన్ని బహిరంగ మల విసర్జన రహిత దేశంగా మార్చేందుకు దేశప్రజలు నడుంబిగించారని తెలిపారు. అప్పటినుంచి 10 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణంతో ఓడీఎఫ్ కల నెరవేరినట్లు తెలిపారు. ఇప్పుడు 'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' లక్ష్యం చెత్త రహిత నగరాలుగా మార్చడమని.. ఈ నినాదాన్ని కూడా సంకల్పం చేయాలని ప్రధాని కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్, అమృత్ మిషన్ దేశానికీ గర్వకారణంగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతోపాటు హౌసింగ్ అండ్ అర్బన్ వ్యవహారాల సహాయ మంత్రి, అధికారులు హాజరయ్యారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0, అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 పథకాలను నగరాలన్నింటినీ చెత్త రహితంగా.. నీటి భద్రతగా మార్చాలనే ఉద్దేశ్యంతో రూపొందించారు. 2030 నాటికి దేశంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ పథకాలు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. వీటికోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులను కేటాయించింది.

## సింగరేణి హెడ్డాఫీస్ లో స్వచ్ఛపక్వాడ పక్షోత్సవాలను ప్రారంబించిన డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు



కొత్తగూడెం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: మహాత్మా గాంధీజీ కలలుగన్న పరిశుభ్రమైన భారతదేశం కావాలన్న సంకల్పమే స్ఫూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు చేపడుతున్న 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా 01 అక్టోబర్ 2021 నుండి 15 అక్టోబర్ 2021 వరకు నిర్వహించే స్వచ్ఛ పక్వాడ పక్షోత్సవాలను సింగరేణి సంస్థఅన్నీ ఏరియాలలో కూడా ఎంతో సమర్ధవంతంగా నిర్వహించేందుకు నిర్ణయించినది. ఇందులోభాగంగా కార్పోరేట్ పరిధిలో జిఎం. హెచ్ ఆర్ డి కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ రోజు సింగరేణి హెడ్డాఫీస్ లో జరిగిన స్వచ్ఛ పక్వాడ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముఖ్య అతిధి శ్రీ డి. సత్యనారాయణ రావు డైరెక్టర్( ఈ%డ% యం ప్రారంబించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి శ్రీ డి. సత్యనారాయణ రావు డైరెక్టర్( ఈ ఈ%డ% ఎం గారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు తను నివశిస్తున్న ఇంటి పరిసరాలను, పనిప్రదేశాలను, నివాస కాలనీలను పట్టణాన్ని అదేవిధంగా సింగరేణి సంస్థను రాష్ట్రాన్ని దేశాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వార స్వచ్ఛపక్వాడ 2021 ని సాధిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ బి హెచ్ వేంకటేశ్వర రావు జిఎం. హెచ్ ఆర్ డి గారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉత్పన్నమయే చెత్త చేదారము రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేసినట్లైతే పర్యావరణానికి ఎంతో మేలుజరుగుతూయిందని అన్నారు. ఈ కార్యక్రమ తదనంతరం శ్రీ మంచాల శ్రీనివాస్ డి జి యం.పర్సనల్ హెచ్ ఆర్ డి నిర్వహించిన స్వచ్ఛత ప్రతిజ్ఞ లో మనము పరిశుభ్రంగా ఉండటంతోపాటు పరిసరాల పరిశుభ్రతకోసం కొంతసమయాన్ని కేటాయిస్తానని, ప్రతిసంవత్సరంలో 100 గంటలు మరియు ప్రతి వారానికి 2 గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర తెలంగాణ సాధించే సంకల్పానికిబ్ కట్టుబడి ఉంటామని పరిసరాలను అశుభ్రపరచనని వేరేవారిని అశుభ్రం చేయనివ్వనని,అందరికంటే ముందునెను నాకుటుంబాన్ని నా పరిసరాలను, నా కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతానని,ఈ విషయాన్ని వీధివీధికి గ్రామగ్రామానికి స్వచ్ఛ తెలంగాణ మిషన్ తద్వారా స్వచ్ఛ భారత్ మిషంకోసం ప్రచారంచేస్తానని,ఈ రోజునుండి నాతో పాటు 100 మంది తో నాలాగా పరిశుభ్రతకోసం 100 గంటల సమయాన్ని కేటాయిస్తామని ఈ రోజు మేము వేసిన ఈ ముందడుగు తెలంగాణ రాష్ట్రాన్ని మరియు భారతదేశాన్ని శుభ్రపరచడంలో సహాయంచేస్తుందని నమ్ముతు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు శ్రీ జానకి రామ్,శ్రీ వి. చంద్రశేఖర్,శ్రీ ఎం.సుబ్బా రావు, శ్రీ బి హెచ్ రావు జిఎం, హెచ్ ఆర్డి ,జిఎం . ఫైనాన్స్, టీబీజీకేఎస్ జిఎం.మెంబర్ శ్రీ జేబీ మోహన్ సీఎం ఓ ఏ ఐ కార్పోరేట్ అధ్యక్షులుఎం ఆర్ జి కె మూర్తి,. పాల్గొన్నారు. మరియు కార్పోరేట్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఊట చెరువును 53 వేలకు దక్కించుకున్న మంగమోల్ల రామకృష్ణారెడ్డి: కెరెల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి



వికారాబాద్ బ్యూరో 01 అక్టోబర్ ప్రజాపాలన : ఊట చెరువులలో చేప పిల్లలను పెంచుకొనుటకు గ్రామ ప్రజల సమక్షంలో నాలుగు చెరువులకు వేలం పాట నిర్వహించామని కెరెల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని ధారూర్ మండలానికి చెందిన కెరెల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెరెల్లి ఊరెంట చెరువు, కెరెల్లి గాల్ రెడ్డి చెరువు, కొండాపూర్ ఊరెనుక చెరువు, కొండాపూర్ ఊరు ముందలి చెరువులలో చేప పిల్లలు పెంచుకొని క్రయ విక్రయాలు జరుపుకోవచ్చని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొను వారు ముందస్తు ధరావత్తు ఫీజు రూ. 1000 లు చెల్లించారని వివరించారు. వేలం పాటలో ఏడుగురు వ్యక్తులు ధరావత్తు ఫీజు కట్టి పాల్గొన్నారని స్పష్టం చేశారు. వేలం పాటలో నెగ్గని వారికి 10 శాతం కట్టిన ధరావత్తులో తగ్గించి మిగతా అమౌంట్ ను ఇచ్చామని అన్నారు. నాలుగు ఊట చెరువులకు వేలం పాట నిర్వహించగా కేవలం 3 చెరువులకు మాత్రమే వేలం పాటలో పాల్గొన్నారని చెప్పారు. కెరెల్లి గాల్ రెడ్డి చెరువు వేలం పాట పాడేందుకు ఏ ఒక్కరు కూడా ఆసక్తి చూపకపోవడంతో వాయిదా వేయాల్సి వచ్చిందని అన్నారు. కెరెల్లి ఊరెంట చెరువు రూ. 20,000 లకు గోరెమియాకు, కొండాపూర్ ఊరెనుక చెరువు రూ. 53,000 లకు మంగమోల్ల రామకృష్ణారెడ్డికి, కొండాపూర్ ఊరు ముందలి చెరువు రూ. 18,000 లకు అనంతయ్య యాదవ్ లు వేలం పాట ద్వారా హక్కులు పొందారని తెలిపారు. 01 అక్టోబర్ 2021 నుండి 30 జూన్ 2022 వరకు తొమ్మిది నెలల పాటు ఊట చెరువుల బాధ్యత వీరికే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ షఫి ఉల్లాఖాన్, పంచాయతీ కార్యదర్శి రేవన్ గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్య రీత్యా సెలవు పైన వెల్లిన ఆందోల్ పంచాయతీ రాజ్ డిఇఇ

హైదరాబాదు అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆందోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరి రామారావు ఆరోగ్య సమస్య రీత్యా సెలవు పైన వెల్లిన విషయం తెలిసిందే. మెదక్ రీజియన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తాత్కాలిక ప్రత్యామ్నాయ ఆదేశాలు జారీచేశారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ సిర్గాపూర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఆందోల్ డిఇఇ గా తాత్కాలిక అదనపు బాధ్యతలు అప్పగించారు.

## కేసీఆర్ పాలనా..!

# ఈటెల ధిక్కార స్వరమా..!

(మొదటి పేజీ తరువాయి)

దూరంగా ఉంచడం ప్రారంబించారు. దీంతో మేము సైతం గులాబీ ఓనర్ లమే అంటూ ఈటేల. వదిలిన బాణం కేసీఆర్ కు బలంగా గుచ్చుకుంది. సర్దుకుపోయే సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో దిక్కార స్వరాన్ని పాతాళానికి తొక్కేయాలని భావించారు కేసీఆర్. దీంతో అదునుచూసి అవినీతి ముద్ర తో మంత్రి ఈటేల ను తొలగించడం వలన ఆత్మ గౌరవం కోసం ఆయన రాజీనామా చేయగా వచ్చిన ఉప ఎన్నిక ఇది. అంటే కెసిఆర్ స్వయంకృతాపరాధం వల్లనే ఈ ఉప ఎన్నిక వచ్చిందని చెప్పవచ్చు. అందుకే కెసిఆర్ వర్సెస్ ఈటల గానే ఈ ఎన్నికను తెలంగాణ ప్రజలు చూస్తున్నారు.

**గెలుపే లక్ష్యంగా కేసీఆర్ వ్యూహం**

గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ హుజురాబాద్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. పెద్ద ఎత్తున సోషల్ ఇంజనీరింగ్ జరిపారు . కులాల వారీగా తమ వ్యూహాన్ని రచించి అమలు చేస్తూ వచ్చారు. ఈ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారి ఓట్లు గెలుపుకు కీలకంగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారు. బిజెపి బిసి కార్డును వాడుతున్న నేపథ్యంలో కెసిఆర్ సైతం బీసీ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిని రంగంలోకి దింపారు. రెడ్డి సామాజిక వర్గాన్ని తృప్తి పరచి ,తన వైపు తిప్పుకునే భాగంలో కాంగ్రెస్ పార్టీ నుండి కౌశిక్ రెడ్డి ఆకర్షించి పార్టీ లోకి తీసుకుని ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. బీసీ కమ్యూనిటీ లో మున్నూరు కాపు పద్మశాలి ముదిరాజులు ఉండగా పద్మశాలి లను ఓన్ చేసుకునే పనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ పార్టీ లోకి తీసుకున్నారు. అదే విధంగా గౌడ కమ్యూనిటీనీ కూడా సంతృప్తి పరచడం కోసం వరాలు కురిపించారు. ఈ ఉప ఎన్నిక కెసిఆర్ సోషల్ ఇంజనీరింగ్ కు ఇది ఒక పరీక్ష గా చెప్పుకోవచ్చు. టిఆర్ఎస్ ఓడిపోతే ఇంత పెద్ద ఎత్తున చేసిన కేసీఆర్ వ్యూహం భవిష్యత్తులో రాష్ట్ర మంతటా ప్రభావం చూపే అవకాశాలున్నాయి.

**గెలుపుపై ధీమా లో బిజెపి**

నిజానికి హుజురాబాద్ ఉప ఎన్నిక కేసీఆర్ వర్సెస్ ఈటెల రాజేందర్ గా బావిస్తున్నప్పటికీ ఈటెల రాజేందర్ బీజేపీ పార్టీలో చేరడంతో ఆయన గెలుపు ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే దుబ్బాక, జిహెచ్ఎంసి లలో గెలుపుతో ఊపులో ఉన్న భారతీయ జనతా పార్టీ 2023 లో అధికారం మాదే అని చెప్పుకుంటుంది. టిఆర్ఎస్ పార్టీలో అతిపెద్ద రెండో నాయకుడు అయినటువంటి ఈటెల రాజేందర్ గెలిపించుకోవడం వలన తెలంగాణ లో రాజకీయ ప్రత్యామ్నాయంగా బిజెపి చాటిచెప్పాలని ఉ వ్విళ్లూరుతుంది. ఈ నేపథ్యంలో ఈటేల గెలుపు ఆ పార్టీకి మరింత బూస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. ఈటెల రాజేందర్ కు వ్యక్తిగత బలం, కెసిఆర్ పాలన పై ప్రజలలో ఉన్న సంతృప్తి, భారతీయ జనతా పార్టీ కి కలిసొస్తాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అదేవిధంగా కెసిఆర్ పాలిటిక్స్ పై ఎదురు దాడికి దిగి సమర్దవంతంగా దూసుకుపోతుంది. కేసీఆర్ కు ఇరుకున పెట్టే.విదంగా దళిత బందు తో పాటు బీసీ బందు డిమాండ్ చేస్తున్నారు. ఈటెల భార్య రెడ్డి సామాజిక వర్గం కావడం ఈటెల ముదిరాజు వర్గం కు చెందిన వారు కావడం తో ఉప ఎన్నికల్లో రెడ్లు , బీసీల తమవైపే ఉంటారని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆచితూచి అడుగులు వేస్తున్న కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ పార్టీలో జోష్ పెరిగింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు యాక్టివ్ అయ్యారు.కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకూ నూతన ఉత్సాహం కనిపిస్తోంది. సీనియర్లు కలిసి రాకుండా పలువార్లు ఇబ్బందులు పెట్టిన అవేమీ పట్టించుకోకుండా రెవంత్ దూసుకుపోతున్నారు. రేవంత్ రేడ్డి అవసరవే సీనియర్ నేతలు కోరుకునేలా పరిస్థితులను మలుచుకుని దూసుకుపోతున్న నేపథ్యంలో హుజురాబాద్ ఉప ఎన్నిక ఆ పార్టీ కి సైతం కీలకంగా మారింది. నిజానికి ఈ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పార్టీ కి తప్పనిసరి ఏమీ కాదు. కానీ గేలిస్తే రాష్ట్రంలో చంచలనమే అంటున్నారు కాంగ్రెస్ శ్రేణులు. అందుకే హుజురాబాద్ పై ఆచితూచి అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి హుజరాబాద్ ఉప ఎన్నికల్లో సైతం తమ సత్తా చాటాలని భావిస్తుంది. ఈ ఉప ఎన్నికలు కెసిఆర్ వర్సెస్ ఈటల రాజేందర్ అని తెలిసినప్పటికీ అనూహ్యంగా తమ ఓటు బ్యాంకు భద్రంగా కాపాడుకోవడం సైతం ముఖ్యమే అని రేవంత్ రెడ్డి టీం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

:- హుజరాబాద్ నియోజకవర్గం కెసిఆర్ రాజకీయ అనుభవం వర్సెస్ ఈటల రాజేందర్ అస్తిత్వం అన్నట్టుగా జరగబోతున్న ఈ హుజురాబాద్ ఉప ఎన్నిక ఎన్నికలకు సంబంధించిన గణాంకాలను ఎలా ఉన్నాయి.

హుజురాబాద్ లో ఓటర్లు 2,26,553 మంది , ఇందులో పురుషులు లక్ష 12,808, స్త్రీలు లక్షా 13 వేల 744, సామాజిక పరంగా చూస్తే

బీసీలు 64%, ,ఓసీలు 8%, ఎస్సీలు 20%, షెడ్యాల్డ తెగలు2%

ఇతరులు 6% శాతం ఉన్నారు.

**కులాల వారీగా పరిశీలిస్తే**

రెడ్లు 22 వేలు , కాపులు 29వేలు , పద్మశాలీలు 28వేలు , గౌడ కులస్తులు 26 వేలు , గొల్ల కురుమల 25 వేలు, ముదిరాజులు 26 వేలు , షెడ్యాల్డ కులాలు 45 వేలు, షెడ్యూల్ తెగలకు చెందిన వారు 6,500 మంది. ముస్లింలు 12 వేల మంది ఉన్నారు.

## వేము రాములకు భగత్ సింగ్ జాతీయ పురస్కారం



మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: సాహితీ బృందావన జాతీయ వేదిక మరియు నేను సైతం యూట్యూబ్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో అజాద్ కి అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా భగత్ సింగ్ జన్మదిన ఆడియో ఈ సంకలనంలో విప్లవ చైతన్య%శీ% అనే అంశంపై ఆడియో కవితాగానం చేసినందుకు అభినందిస్తూ మధిర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాష ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వేము రాములుకు భగత్ సింగ్ జాతీయ పురస్కారం వాట్సాప్ వేదిక ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు ఇలాంటి అవార్డులు ఎన్నో రావాలని సాహిత్య%శీ%లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, మహ్మద్ చాంద్ బేగం, గుంటుపల్లి రమాదేవి, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మంచాల మండల్ జపాల గ్రామం యువజన కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి నాగరాజు గౌడ్ ఇబ్రహీంపట్నం బృందావనం కాలనీ లో శుక్రవారం రోజు టేబుల్ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఆనంద్, ఎమ్మెన్ ర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, నాయకులు రాజు నాయక్, మహేష్ గౌడ్,రమేష్ రాథోడ్, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కొత్త చట్టంతో.. గ్రామీణ వ్యవస్థ బలోపేతం..

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో పంచాయతీల్లో అవినీతి జరిగింది. గ్రామాల్లో పరిశుభ్రత కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. వర్షాకాలం వచ్చిందంటే గిరిజన ప్రాంతాల్లో మరణాలు సంభవించేవి. ఇప్పుడు అన్ని సీజనల్ వ్యాధులు, డెంగీ లాంటి విషజ్వరాలు తగ్గిపోయాయి. గ్రామాల రూపురేఖలను మార్చేశామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## టిఆర్ఎస్ పార్టీలో కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులగా మళ్లీ అవకాశం

బాలాపూర్: అక్టోబర్1, ప్రజాపాలన (ప్రతినిది : శుక్రవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కార్పొరేషన్ కు టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా పుట్టగోళ్ళ సంతోష్ కుమార్ ను మళ్లీ (యథాతథంగా) కొనసాగించాలని ఎస్సీ యువకులు టిఆర్ఎస్ పార్టీ తరపున అభిమానులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పలువురు మాట్లాడుతూ... బడంగ్ పేట్ కార్పొరేషన్లో ఎస్సీల కు అందుబాటులో ఉండి, ప్రతి ఒక్కరి సమస్యలను నా సమస్య గా ఎదుర్కొంటున్న సంతోష్ కుమార్ కు మళ్లీ అవకాశం ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి , ఉపాధ్యక్షులు కర్రీ క్రిష్ణన్న, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, యువకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:వంగవీడు గ్రామంలోని ఇటీవల గుండె ఆపరేషన్ అయిన టి.ఆర్.ఎస్ పార్టీ ఒకటవ వార్డు మెంబర్ గారు తోటపల్లి. శేషయ్య మధిర మండల టి.ఆర్.ఎస్. నాయకులు మండల అధ్యక్షులు రావూరి. శ్రీనివాసరావు , ఈ సందర్భంగా మాట్లాడుతూ శేషయకి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారుఏ.ఎం.సి. చైర్మన్ నాగేశ్వరరావు , నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి. కోటేశ్వరరావు , మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి ,మధిర మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా వేణు గారు, గ్రామ సర్పంచ్ బొగ్గుల. పద్మావతి , గ్రామ ఉపసర్పంచ్ దర్శి. మురళి ,గ్రామ ఎంపీటీసీ రామ కోటమ్మ ,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి .వెంకటేశ్వర్లు , టి.ఆర్.ఎస్. నాయకులు బొగ్గుల. వీరా రెడ్డి గారు, గ్రామ రైతుసమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి గారు, మట్ట. గోవింద్ , బాణావత్ బంగి , గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొండపాటి. నాగరాజు పరామర్శించారు.

# టిఆర్ఎస్ పార్టీని ప్రతిష్ట చేస్తాం

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండల్ నూతన మండల కమిటీ %ు=ా% విద్యార్థి విభాగం (ఫుల్ కమిటీ) ని పత్రం అందచేసిన టిఆర్ఎస్ మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంచాల్ మండల్ లో టిఆర్ఎస్ కి యువకులు వెన్నెముక రానున్న రోజుల్లో పార్టీని ప్రతిష్ట చెయ్యాలని మండల ప్రాధాన్యత యువతకి ముఖ్య నాయకత్వం అవకాశాలు కల్పిస్తామని చీరాల రమేష్ అన్నారు.

1.అధ్యక్షులు ఆంబోతు ప్రవీణ్ నాయక్( లోయ పెల్లి)
2. ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్( తిప్పాయి గూడ)

ఉపాధ్యక్షులు
1. అవుతా పురం శ్రీకాంత్( లింగంపల్లి)
2. పూజారి సాగర్(ఆగపల్లి)

కార్యనిర్వాహక కార్యదర్శిలు
1. సింగారం శ్రీకాంత్(జపాల)
2. బోయపల్లి శ్రీకాంత్(ఆరుట్ల)

సహాయక కార్యదర్శిలు
1.సుమన్
2. డబ్బీకార్ హరి చరణ్

ప్రచార కార్యదర్శి
1. దుబ్బాక సూర్య
2. చీర వంశీ

కోశాధికారజి
1.రాజేష్ గుప్తా

కార్యవర్గ సభ్యులు
1. బాలం కిట్టు
2. కోర్ర నవీన్
3. పల్నాటి నవీన్
4.%వీణ%. ఆరిఫ్
5 . రమావత్ సర్దార్



ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఏర్పుల చంద్రయ్య. పల్లె జంగారెడ్డి. జానయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులను ఏకంచేసి బిఎస్పి పార్టీ ని ప్రతిష్ట చేస్తాం



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:శుక్రవారం రోజు బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో ఎం ఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ పల్లాటి రాములు హాజరైయ్యారు.నూతన కమిటీ లు ఏర్పాటు చేయడమైనదిఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ గా ఎర్ర ఇబ్రమ్ ఎన్నుకున్నారు.ఇబ్రహీంపట్నం మండల మహిళ కన్వీనర్ గా కంబాలపల్లి రజిని కిషన్ నియమితులయ్యారులిఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షులుగా %జీ%. అంజయ్యఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులుగా చింతపట్ల నగేష్ కి అసెంబ్లీ కాంసెన్సీ అధ్యక్షులు గ్యార మల్లేష్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ధార యాదగిరి , కోశాధికారి కంబాలపల్లి శాంత , కొంద్రు రఘుపతి , కంబాలపల్లి కిషన్ , గణేష్ , మహేష్ మహారాజ్ , గడ్డం రమేష్ , ప్రేమ్, ఎర్ర యాదగిరి , గ్యార మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమయానుకూలంగా బస్సులు నడపాలి: డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ



ఇబ్రహీంపట్నం,అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి : భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు ఇబ్రహీంపట్నం బస్ డిపో మేనేజర్ గారికి విద్యార్థుల సమయం అనుకూలంగా బస్సులు నడపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిలువేరు రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పంది జగన్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల విద్యార్థులు విద్యా సంస్థలకు పోవడానికి బస్సులు సమయానికి రాక ఇబ్బందుల పాలు పడుతున్నారని అన్నారు పోల్కంపల్లి గ్రామానికి అనాజ్ పూర్‌బస్ గతంలో వచ్చేది దానివల్ల విద్యార్థులకు ఉపయోగ కరంగా ఉండేదని ఇప్పుడు దాన్ని తొలగించడం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందని బస్సులు యదా విధిగా నడిపించాలని తెలిపారు లోయపల్లి గ్రామం నుండి వచ్చే బస్సులను చాలావరకు తొలగించాలని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండి సమయానుకూలంగా బస్సులు నడపాలని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ బాబు రావు కోరారు లేనిపక్షంలో లో వారి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చందు నాయక్ పీ స్టాలిన్ కె మహేష్ మంతన్ గౌరెల్లి ఉపసర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాదులో ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్

### డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ టి.విజయ్ కుమార్



వికారాబాద్ బ్యూరో 01 అక్టోబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా పరిధిలోని కిరాణా వ్యాపారస్థులు ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకున్నారని డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ టి.విజయ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ రామ మందిర్ ఆవరణలో ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బాలకిషన్ డాగా సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ డాక్టర్ కె.శంకర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా వికారాబాద్ జిల్లాలో ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్, తాండూర్ ,పరిగి ,కొడంగల్, మోమిన్పేట్, మర్పల్లి, కోట్పల్లి, వ్యాపారస్థులు అందరు ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్ ను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. 01 అక్టోబర్ 2021 శుక్రవారం నిర్వహించిన ఫుడ్ మేళా రిజిస్ట్రేషన్ లో కొత్త లైసెన్సులు, పాతవి రెన్యూవల్ చేశామని స్పష్టం చేశారు. సాధారణ రిజిస్ట్రేషన్ ఫీజు 500 రూపాయలకు 5 సంవత్సరముల వరకు చేసి అప్పుడే ఇచ్చామని పేర్కొన్నారు. 2000 రూపాయలకు ఒక సంవత్సరం లైసెన్స్ దరఖాస్తు చేసుకున్న రోజే ఇచ్చామని తెలిపారు. అమౌంట్ మొత్తం ఆన్లైన్లో గవర్నమెంట్ వెబ్ సైట్ కు కట్టారని అన్నారు. లైసెన్సు పొందుటకు ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫోటో , ఏదైనా షాప్ రిజిస్ట్రేషన్ లైసెన్సు తప్పనిసరి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.విజయ్ కుమార్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.ఏ.ఖలీల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ టి.సునీత, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల విజయ్ కుమార్, పోకల సతీష్, ఎస్.ఆత్మలింగం, ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ



వలిగొండ అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో రజక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విసునూరు దేశముఖ్ జమీందారులను, నైజాం రజాకార్లను గడగడలాడించిన వీరవనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,అనగారిన జాతులకు లక్షల ఎకరాల భూమి పంచి,తెలంగాణ తెగువను చాటి నిరుపేద గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య,స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామ రాంరెడ్డి, ఎంపీటీసీలు కుందారపు యశోద,పసల జ్యోతి,ఉప సర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి,నాయకులు పాశం సత్తిరెడ్డి,బెలిదే నాగేశ్వర్,దైవాదీనం,గరిసే రవి,లక్ష్మీ నర్స్,వెలిమినేటి రమేష్, నరసింహ,యాదగిరి,మల్లేశం వెంకటేశం,నరసింహ, జహంగీర్,శంకరయ్య,ప్రవీణ్, ప్రశాంత్,హరీష్,నరేష్,భరత్, లక్ష్మయ్య,రాములు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కు రింగ్ రోడ్డు మంజూరు చేయాలి



వికారాబాద్ బ్యూరో 01 అక్టోబర్ ప్రజా పాలన : జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు మంజూరు చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దయవలన వికారాబాద్ జిల్లా ఏర్పడిందని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పడి నందున రాకపోకలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో వికారాబాద్ కు మంజూరైన రింగ్ రోడ్డు ఇతర నియోజకవర్గానికి తరలించినట్లు సమాచారం వస్తున్నదని అనుమానం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పడి నందున వికారాబాదుకే ఒక రింగ్ రోడ్డును మంజూరు చేయాలని రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. మంత్రి స్పందిస్తూ వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోరిన అంశాన్ని నోట్ చేసుకున్నామని సభా ముఖంగా తెలిపారు.

## రూ.500 కోట్ల తో గల్ఫ్. వెల్ఫేర్ నిధి ఏర్పాటు చేయాలి

### తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు




మంచిర్యాల బ్యూరో, అక్టోబర్01, ప్రజాపాలన : అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల ప్రత్యేక (నిధి) బడ్జెట్ కేటాయించా లని డిమాండ్ చేస్తూ శుక్రవారం జన్నారం మండల కేంద్రం లో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చెపట్టారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరగొండ తిరుపతిల కు మండల అధ్యక్షులు పరకాల మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దూమల్ల ఎల్లయ్య లు పూలమాలలు వేసి దీక్షను ప్రారంబిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 లో గల్ఫ్ కార్మికుల కోసం రూ. 500 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 7 సంవత్సరాలు గడిచినా ముఖ్యమంత్రి హామి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. పోరాడి సాదించుకొన్న తెలంగాణ లో గల్ఫ్ కార్మికుల బాధలు , గోసాలు కార్మికుల కుటుంబాలను వెంటాడుతున్నాని పేర్కొన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల లో 500 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించక పోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, నాయకులు వేముల నాగేష్, సింగపూర్ శాఖ అధ్యక్షులు కోడిజుట్టు నరేష్, జునుగురి రామన్న తిమ్మాపూర్ గ్రామ కమిటీ నాయకులు రవి నాయక్, జాడి శంకర్, దేవ వెంకటేష్ జాడి శివ, జునుగురు కార్తీక్, దర్శనాల భూమేష్, కూకటికారు దీపాక్ అహ్మద్ పాషఖాద్రీ లు పాల్గొన్నారు అలాగే ఇయొక్కకార్యక్రమానికి మండలం లో బీజేపీ మండల అధ్యక్షులు గోలి చందు , కొంతం శంకరయ్య, మధు %దీజేవీ% నాయకులు ప్రవీణ్, మహేష్ , ముజ్జు కాంగ్రెస్ మారియు ముత్యం రాజన్న తదితరులు సంఘీభావం తెలిపారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సమావేశాన్ని జయప్రదం చేయండి



మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేద ఆర్యవైశ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ను 1000 కోట్లతో పూర్తి చట్టబద్ధత తో తక్షణమే ఏర్పాటు చేయాలని ది 03 10 2021 న ఆదివారము నాడు ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం గుట్టల బజార్ నందు ఏర్పాటుచేసిన ఖమ్మం జిల్లా స్థాయి కార్యాచరణ సమావేశానికి జిల్లాలో ఉన్న ఆర్యవైశ్యులు అందరూ కదలిరావాలని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి అధ్యక్షులు కుంచం కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ దేశ్ వైసిపి నాయకులు పోతుల సురేష్ టి పి సి సి అధికార ప్రతినిధి కాల్వ సుజాత ఏ సి పి ఎస్ జాతీయ అధ్యక్షులు ప్రేమ్ గాంధీ మిర్యాలగూడెం మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద బిజెపి ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి దేవకి వాసుదేవరావు ఆంధ్ర ప్రదేశ్ టిడిపి నాయకులు అర్వపల్లి ఆంజనేయులు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరు నగిరి భార్గవ్ తదితరులు హాజరుకానున్నారు



## బతుకమ్మ చీరల పంపిణీపై ఎండిఓ ఆఫీస్ లో మీటింగ్

మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండల ప్రజా పరిషత్ ఆఫీసులో బతకమ్మ చీరలు పంపిణీకి అక్టోబర్2వ తేదీ నుంచి గ్రామవార్డు కమిటీ ద్వారా పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించారు.గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి, గ్రామ మహిళా సంఘం ప్రతినిధి, రేషన్ డీలర్ సభ్యులుగా ఉండే కమిటీ పర్యవేక్షణలో చీరల పంపిణీ జరుగుతుంది. మున్సిపల్ వార్డు స్థాయిలో బిల్ కలెక్టర్, వార్డు మహిళా సంఘం ప్రతినిధి, రేషన్ డీలరు సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా చీరలు పంపిణీ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు



# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 02, అక్టోబరు 2021


## కాలంతో పోటీపడితేనే మనుగడ

ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతున్న కొద్దీ పర్యావరణంపై విధ్వంసకర ప్రభావాలు పెరుగుతాయి. ఈ నిరూపిత సత్యం తెలిసి కూడా మన పాలకులు ముప్ఫై సంవత్సరాల క్రితం ఆర్థిక సంస్కరణలకు పూనుకున్నారు. ఆశ్చర్యకరమైన సత్ఫలితాలను సాధించారు. వాటితో పాటే సహజవనరుల వినియోగం అపరిమితంగా పెరిగిపోయి, జలవనరులు కలుషితమయ్యాయి. వాయు కాలుష్యంతో నిండుగా, నిర్భయంగా ఊపిరి పీల్చుకోవడం నగరవాసులకు గగనమైపోయింది. సరళీకరణ, స్వేచ్ఛావాణిజ్యం ద్వారా మాత్రమే ఆర్థికాభివృద్ధి సుసాధ్యమని వర్ధమాన దేశాల పాలకవర్గాలకు సంపన్న పాశ్చాత్యరాజ్యాలు నూరిపోశాయి. అదే సమయంలో కాలుష్యకారక, శ్రమసాంద్ర పరిశ్రమలను పేదదేశాలకు తరలించడమే తాము శాశ్వతంగా సిరిసంపదలతో విలసిల్లేందుకు ఏకైక మార్గమన్న వాస్తవాన్ని అవి అర్థం చేసుకున్నాయి. ఫలితమే ప్రపంచీకరణ.దేశ ఆర్థికవ్యవస్థ విశ్వీకరణ దుష్ఫలితాలు తొలుత 1990ల మధ్యనాళ్లలో మనకు తెలిసివచ్చాయి. న్యూఢిల్లీలో వాయుకాలుష్యం పెచ్చరిల్లిపోయింది. ఆటోమొబైల్ పరిశ్రమల విజృంభణే ఆ విఘాతానికి దారితీసింది. దరిమిలా మన భూములు, నదులు, పీల్చే గాలి, తినే ఆహారం అంతకంతకూ విషపూరితం కాసాగాయి. ఈ కాలుష్యం మన ఆరోగ్యానికి ఎనలేని హాని చేస్తోందని గుర్తించాం. మనం అబ్బురపడుతున్న, ఆనందపరవశులమవుతున్న అభివృద్ధి చరిత్రలో అదొక అంతర్భాగం. అభివృద్ధిని పర్యావరణంతో సమతౌల్యపరచాలని ఆలోచనాపరులు భావించారు. పాలకులూ అంగీకరించారు. అయితే కాలుష్య నివారణకు తీసుకున్న నిర్ణయాలు లోపభూయిష్టమైనవి. సరైన చర్యలు చేపట్టాల్సిన సంబంధిత ప్రభుత్వ వ్యవస్థలు అంతకంతకూ అశక్తమై దృఢంగా వ్యవహరించలేకపోయాయి. స్థిరమైన వృద్ధిని, అది భరించగలదిగానూ, సమ్మిళితంగానూ ఉండని పక్షంలో, సాధించడం కష్టసాధ్యమని కూడా ఆర్థిక సంస్కరణల అనుభవాలు మనకు నేర్పాయి. ప్రతి కుటుంబానికీ సరైన పారిశుద్ధ్య వసతి లేనిపక్షంలో నదుల ప్రక్షాళన అసాధ్యం. వాహనాల గమనశీలతకు కాక, ప్రజల చలనశీలతకు సానుకూల వ్యవస్థలు లేనిపక్షంలో నీలాల నింగి మనకు అపురూప దృశ్యమే అవుతుంది సుమా! అడవుల అభివృద్ధి, జలవనరుల స్వచ్ఛత విషయంలో మనం మరింతగా మదుపులు చేయకపోతే వాతావరణ వైపరీత్యాలు మరింతగా పెచ్చరిల్లిపోయి మనలను మనం రక్షించుకోవడం కూడా అసాధ్యమవుతుందన్న కఠోర సత్యం నేడు మనకు బాగానే తెలుసు. మరింత స్పష్టంగా చెప్పాలంటే మన అభివృద్ధి నమూనాను పునరావిష్కరణ చేసుకోవలసిన అవసరముంది. కొద్దిమంది ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా యావన్మంది అవసరాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరముంది. మన మనుగడకు ప్రాథమిక ప్రాతిపదిక అయిన పర్యావరణాన్ని సంపూర్ణంగా సంరక్షించుకోవలసి ఉంది. ఇది తప్పనిసరి. వర్తమాన ప్రపంచం ఒక చారిత్రక ఆవృతాన్ని పూర్తి చేసిన కాలమిది. ఎక్కడ ప్రారంభమయిందో అక్కడకే తిరిగివచ్చింది. స్వేచ్ఛావాణిజ్యం, ప్రపంచీకరణ ప్రతిపాదకులు, ప్రవర్తకులు ఇప్పుడు దేశీయ ఆర్థిక రంగాల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రపంచీకరణవాదులు పరిరక్షణ వాదులయిపోయారు! నిర్నిబంధ స్వేచ్ఛావాణిజ్యం మళ్ళీ కొత్త ప్రపంచానికి ద్వారాలు తెరుస్తోంది. ప్రపంచ అగ్రగామి ఆర్థికశక్తిగా చైనా అసాధారణ ఉత్థానమే అందుకొక నిదర్శనం. ప్రపంచ వాణిజ్య సంస్థలో ప్రవేశంతోనే అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలనూ చైనా అధిగమించింది. ఈ మహా ఘనమైన పురోగమనాన్ని అదెలా సాధించగలిగింది? చౌక శ్రమ, సులభ వరవతి సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక భద్రతల విషయంలో ఎటువంటి ఆంక్షలు లేకపోవడమే అందుకు ప్రధాన కారణాలు. అవును, ఉ తృప్తి నాణ్యత, కార్మిక సంక్షేమం విషయంలో ఇప్పుడు ప్రతి దేశమూ మహాఘోరంగా పోటీపడుతోంది. ఇదే ప్రపంచ వాణిజ్య స్వభావం. పాశ్చాత్య ఆర్థికవ్యవస్థలు తొలుత ఈ వాణిజ్య పద్ధతులను తాము ఆచరించి ప్రపంచం మీద రుద్దాయి. ఇప్పుడు ఆ పద్ధతుల వల్లే వాటి ప్రయోజనాలకు ముప్పు ముంచుకొస్తోంది. అయినప్పటికీ అవి తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. ప్రపంచాధిపత్యానికై అమెరికాతో చైనా పోటీపడుతోంది. తన ప్రపంచ ఏకైక అగ్రరాజ్య హోదాను నిలబెట్టుకునేందుకు అమెరికా తాపత్రయపడుతోంది. ఈ రెండు దేశాల మధ్య ఆధిపత్య గుంజాటన పర్యవసానాలు పర్యావరణ భద్రతపై తీవ్రంగా ఉంటాయిబీ వాతావరణ మార్పును మరింత విషమింప చేస్తాయి. ఈ పరిణామాలు భారత్‌లోనూ, యావత్ప్రపంచంలోనూ సంభవిస్తాయి. ప్రపంచాధిపత్యానికి పోటీపడుతున్న దేశం అనుసరిస్తున్న అభివృద్ధి నమూనా భిన్నమైనది. తమ జాతీయ ఎజెండాను అమలుపరచేందుకు ఆ దేశ పాలకులకు తిరుగులేని అధికారాలు ఉన్నాయి. ప్రపంచ అగ్రగామి ఆర్థికశక్తిగా వెలుగొందడమే చైనా లక్ష్యం. వస్తూత్పత్తి రంగం, వర్తకం, ప్రపంచ వాణిజ్యం ద్వారా ఆ లక్ష్య పరిపూర్తికి చైనా నిబద్ధమయింది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుపై పోరు విషయంలో చైనా సాఫల్య వైఫల్యాలను అలా ఉంచుదాం. అమెరికా, చైనాల మధ్య పోటీయే ఇప్పుడు మన ముందున్న ఒక పెద్ద సమస్య. ఈ పోటీలో ప్రపంచదేశాలన్నీ పాల్గొనవలసి ఉంది. ప్రతి దేశమూ అనివార్యంగా అమెరికా లేదా చైనా పక్షం వహించవలసి ఉంది. ప్రపంచాధిత్యానికి ఆర్థికబలం చాలా ముఖ్యమని అందరికీ తెలుసు. అదెలా సమకూరుతుంది? వస్తూత్పత్తి, అపరిమిత ఉత్పత్తి, అవధులు లేని వినియోగం, విస్తృత వర్తకం, విశ్వవాణిజ్యం ద్వారానే ఏ దేశానికైనా ఆర్థికబలం సమకూరుతుందని కూడ తెలుసు. ఈ దృష్ట్యా 'బ్రౌన్ ఎజెండా' (రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి సదుపాయాలు వ్యర్థాల నిర్వహణ, ఇంధన సమృద్ధి, రవాణా, భవననిర్మాణం మొదలైన అంశాలకు సంబంధించినది)కి ప్రాధాన్యమివ్వాల్సిన అగత్యమేర్పడనున్నది. ఇది భారత్ విషయంలో ఎంత నిజమో మిగతా ప్రపంచం విషయంలోనూ అంతే నిజం. అయితే ఒక పెద్ద వ్యత్యాసముంది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుపై పోరు విషయంలో గత ముప్ఫై సంవత్సరాలుగా లభించిన అవకాశాలను ప్రపంచదేశాలు వ్యర్థం చేశాయి. విలువైన సమయాన్ని వృథాపరిచాయి. రాబోయే మూడు దశాబ్దాలలో 'బ్రౌన్ ఎజెండా' అమలు వ్యూహం పనిచేయదు. ఎందుకని? ప్రాకృతిక ప్రపంచం విపత్తు నుంచి వినాశనం దిశగా సాగుతోంది. దీన్ని అరికట్టాలంటే తక్షణమే, అవును, వెన్వెంటనే పటిష్ఠ చర్యలు చేపట్టాలి. విచారకరమైన విషయమేమిటంటే కాలం మన పక్షాన లేదు.

## మరలా పుట్టకు ఓ మహాత్మా !

అక్టోబరు 2 గుర్తొచ్చి
నీకు మరలా పుట్టాలని పించినా
మా మధ్య మరలా పుట్టకు బాపు...
నిన్ను రక్షించటం మా వల్ల కాదు.

అయినా నా దగ్గర
"అహింస" ఆయుధం ఉందని
ధైర్యంగా పుట్టావా?!

గతంలో నిను చంపినవారే
మరలా ఇప్పటి కంసులు
పురిటి లోనే చంపేస్తారు.

పుడితే
నీవు ప్రశ్నించక మానవు.
ప్రశ్నిస్తే స్టాన్ స్వామి లా
ఏదో కేసులో ఇరికించి
జైళ్లలో కుక్కి చంపుతారు.

బాపు నీకు జ్ఞాపకం ఉందా?
అర్ధరాత్రయినా ఆడపిల్ల
నిర్భయంగా బయట తిరగ గలిగిన నాడే
మనకు స్వరాజ్యం వచ్చినట్టని నువ్వన్న మాటలు

నేడు చూడు అర్ధరాత్రి కాదు
పట్టపగలే ఆడపిల్ల బయటకెళితే
మృగాళ్ళ మానభంగాలు, మరణ శాసనాలు.
అందుకే తెచ్చారు నిర్భయ చట్టాలు.

లేదా నిత్యం జరిగే
అకృత్యాలు, అత్యాచారాలు, హత్యాచారాలు
దౌర్జన్యాలు, దాష్టికాలు, చూసి చూసి
నీకు నీవే ఆత్మ హత్య చేసుకుంటావు.
ప్రతి ఊరు స్వయం సమృద్ధి,
సాధించాలనే నీ ఆశలు
అడియాసలయ్యాయి.
నువ్వు కలలు కన్న
గ్రామ స్వరాజ్య మెక్కడ?
ఉన్న ఊర్లకు ఊర్లె
అమ్మి పడేస్తున్నారు.
ఏమైనా సరే బాపు
పోయినోళ్లు అంతా మంచోళ్ళు.
మహాత్మా నీవు మంచోడివే
అందుకే మరలా పుట్టకు.


**బంగారు వి బి ఆచార్యులు**
**9859579569**


## 'త్రిలింగం' కాదు, 'త్రికళింగ'మే

భారత దేశ చరిత్రను ఆర్య-బాహ్మణ వలస సామ్రాజ్యవాద దురాక్రమణకు, స్థానిక తెగల జాతీయవాద ప్రతిఘటనాత్మక పరిక్రమానికి మధ్య జరిగిన పోరాటాల చరిత్రగా సూత్రీకరించవచ్చు. చారిత్రక దశ ఆరంభంలో ద్రావిడ ముండారి తదితర తెగలుగా ఉన్న ఈ దేశ మూలవాసులు పరిణామక్రమంలో భాషా సమూహాలుగా, జాతులుగా రూపుదిద్దుకుని, మధ్యయుగాల్లో వందలాది సంస్థానాలను నెలకొల్పుకుని, ఆధునిక దశలో జాతి-రాజ్యాలుగా తమను తాము నిర్వచించుకుని, స్వావలంబనకు ప్రయత్నించారు. దానికి వ్యతిరేకంగా ఆర్య-బ్రాహ్మణ బర్బర తెగలు తమ కుటిలత్వంతో, జాత్యహంకారంతో సర్వజాతులను, తెగలను, భాషలను, మతాలను, సంస్కృతులను హననం చేసి ఈ దేశ మూలవాసులను శాశ్వత బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం చేశారు. ఈ పోరాటంలో ఆర్య-బ్రాహ్మణ చాణక్య కౌటిల పన్నాగమే విజయం సాధించింది. ఈ దేశ మూలవాసులు పరాధీనులు కావించబడి తమ నేలను తావే అసహ్యించుకునేటట్లు బ్రాహ్మణీకరణకు గురై శూద్ర బానిసలుగా మార్చబడ్డారు. ఈ చాతుర్వర్ణ నిర్మాణమే ఆధునిక రాజ్యాంగ వ్యవస్థలో శాసనమై ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీలుగా రూపాంతరం చెంది, హిందూమతమే రాజ్యమై బ్రాహ్మణీయ కమండలాలకు సబ్బండ కులాలు, జాతులు, తెగలు, మహిళలు మోకరిల్లుతున్నాయి. ఈ చారిత్రక క్రమాన్ని సాంస్కృతిక వారసత్వాన్ని, ఇండియాలోని వివిధ తెగలను, జాతులను, మత, ఆర్థిక రాజకీయ వ్యవస్థలను, వాటి అంతః సంఘర్షణల నడుమ తెలుగుజాతి నిర్మాణాన్ని, పరిణామాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ ఆచార్య కెఎస్ చలం మనకు అందించిన ఒక అపూర్వ గ్రంథమే త్రికళింగ దేశ చరిత్ర. అతి సుదీర్ఘమైన, సంక్లిష్టమైన తెలుగుజాతికి సంబంధించి ఒక ప్రామాణిక చరిత్ర రాసే ప్రయత్నం చేయడం నిజంగా సాహసమే. పీడిత తాడిత వర్గ విముక్తే లక్ష్య సాధనగా కొన్ని దశాబ్దాలుగా స్థానిక పరిశోధనకు కట్టుబడి ఆచార్య చలం చేసిన నిరంతర శ్రమ వల్ల మాత్రమే ఇది సుసాధ్యం అయింది. ఆర్య%--%బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణానికి తాత్విక భావజాలాన్ని అందించిన జైన, బౌద్ధ, అజీవక, లోకాయిత, చారిత్రక సంస్కృతులు వీరి రచనలోని ప్రతి అక్షరాన్ని తడిమాయి. ఈ చరిత్ర గ్రంథం నిజంగా తెలుగుజాతి మరో సాంఘిక సాంస్కృతిక పునరుజ్జీవానికి కావలసిన జ్ఞానవనరులను సమకూర్చడంలో ఒక కీలకమైన తొలి అడుగుగా చెప్పవచ్చు. ఆచార్య కెఎస్ చలం తెలుగు భాష, సాహిత్యం, తత్వశాస్త్రాలపై విశేషంగా జ్ఞానార్జన చేశారు. ఆ వెలుగులో విముక్తి భావజాలాన్ని నిర్మించేందుకు ప్రయత్నించారు. అందులో భాగంగా తమ వాదపటిమతో భాషల్లో నిక్షిప్తంగా ఉన్న ఆధిపత్యాన్ని, వివక్షతను, హింసను, పీడనను సవాలు చేస్తూ పదబంధనాలను ఛేదిస్తూ ఒక్కో పదం నుంచి బహుళ వివాదాస్పద అర్థాలను సంగ్రహించడం వీరి ప్రత్యేకత. శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరంగా ఉన్న మూడు శివాలయాల (త్రి%--%లింగాలు) మధ్య భాగమే తెలుగుదేశంగా, ఆ త్రికళింగ భాషే తెలుగు భాషగా, వారి మతమే లింగాధర ఆర్య బ్రహ్మణీయ మతంగా, శృతులు స్మృతులే ప్రమాణంగా మత కేంద్రీకృత కల్పిత చరిత్రను సృష్టించింది ఒక శిష్టవర్గం. దీనికి తోడు ఆంధ్రమనే మరో అసభ్యకర కల్పిత సంస్కృత పదాన్ని తెలుగు వారికి అంటగట్టి తెలుగుజాతిని అంధత్వంలోకి నెట్టిపారేశారు. అందుకే బ్రాహ్మణ జానపదాల కేంద్రీకృత బర్బరాధికారాన్ని ప్రతిఘటించిన గణ ప్రజాతంత్ర రాజకీయ వికేంద్రీకృత అధికార వ్యవస్థల నిర్మాణాలైన పంచ %--% ద్రావిడ (ఐదు ద్రావిడ మహాగణాలు) ముండారి తెగల చరిత్రకు ఈ దేశ చరిత్రలో స్థానం లేదు. ఈ ఐదు ద్రావిడ గణాల్లో నిజానికి తెలుగు గణాలదే (త్రి-కళింగ, మూడు గణాలు) పెద్ద భాగం, ముఖ్య పాత్ర. మత కేంద్ర చరిత్ర రచనలను ఆ రకంగా విమర్శిస్తూ దానికి ప్రత్యామ్నాయంగా ఆచార్య కెఎస్ చలం ప్రకృతి, భౌగోళిక మానవ జాతి కేంద్రంగా, భాష, ఇతర లౌకిక, సాంస్కృతిక అంశాల ఆధారంగా తెలుగు భాషను, జాతిని, ప్రాంతాన్ని అంటే త్రికళింగ దేశమే (మూడు కళింగలు) తెలుగుదేశంగా నిర్వచించి విశ్లేషించే ప్రయత్నం చేశారు. త్రికళింగ గణాల్లో ప్రధాన గణ కేంద్రమైన బుందేల్‌ఖండ్?లోని కలాంజార్ కోట నుంచి కళింగ శబ్దం రూపుదిద్దుకుంది. వారి పాలనలో ఉన్న మూడు ప్రాంతాలు త్రి%--%కళింగలు అంటే త్రికళింగ... అదే తెలుగుగా, ఆ జాతే తెలుగుజాతిగా పరివర్తన చెందినట్లు విశ్లేషించారు ఆచార్య కెఎస్ చలం. అంతేకాకుండా తిలింగాన అంటే గోండి (ద్రావిడ) భాషాల్లో దక్షిణం అన్న అర్థాన్ని ప్రవేశపెట్టి ఇండియా గణ రాజ్యాలకు త్రికళింగకు ఉన్న సాంస్కృతిక సంబంధాన్ని వివరించారు.



దీని ద్వారా అహేతుక చర్చ స్థానంలో హేతుబద్ధతని ప్రవేశపెట్టారు. ఈ ప్రాంత ప్రజలే ఆర్యులను ధిక్కరించి వారి దక్షిణాపథాన్ని సవాలు చేసిన వారిగా, ఈ జాతే ద్రావిడ, ముండారి ఆదివాసీ తెగల నుంచి పరివర్తన చెందిన తెలుగుజాతిగా కెఎస్ చలం చారిత్రక ఆ ద.ా ంా ల తో సూత్రీకరించారు. త్రికళింగ ప్రపంచ నాగరికతకు తమ వంతు మానవీయతను ఆవిష్కరించి, చారిత్రక తొలి దశలోనే నేటి ఆధునిక ప్రజాస్వామ్యానికి కావలసిన మూలధాతువులను రూపొందించి సర్వసత్తాక గణతంత్ర రాజ్యవ్యవస్థను ఆనాడే నెలకొల్పుకున్నారు తెలుగు ప్రజలు. అంతేగాక వందలాదిగా ఉన్న చిన్న చిన్న గణ రాజ్యాలను ఒక బలమైన సమాఖ్యగా ఏర్పాటు చేసి తమ సమైక్యతను, స్వతంత్రతను, స్వాభిమానాన్ని చాటిచెప్పారు. సమాఖ్య రాజ్యవ్యవస్థను అన్ని రాజ్యవ్యవస్థల్లో కెల్లా అతి ప్రజాస్వామిక విధానంగా శాంతియుత సమగ్ర అభివృద్ధికి తోడ్పడేదిగా ఆనాడే ఆచరించి చూపించారు తెలుగు ప్రజలు. త్రికళింగ ప్రాంతంలోనే నూటికి పైచిలుకుగానున్న గణాలను గుప్తుల కాలానికే బ్రాహ్మణీయ సామ్రాజ్య విస్తరణ ఒకటొకటిగా కూల్చుకుంటూ వచ్చింది. జనపదాలను నిర్మించుకుంటూ మొత్తంగా చాతుర్వర్ణ విధానాన్ని సమాజంలో ప్రవేశపెట్టింది. దానితో అప్పటివరకు నిర్మాణమైన ఘనమైన సంఘాలు, వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి. ఈ క్రమాన్ని చలం గుర్తించి వివరించారు. ఆ రకంగా కుల రాజ్యంలో జాతులన్నీ కుదేలయినాయి. ఈ అంశాన్ని నేటికీ గుర్తించకపోవడానికి, ఆ దిశలో పరిశోధనలు జరగకపోవడానికి, ఒకవైపు సామ్రాజ్యవాదుల వక్రభాష్యాలు కారణం కాగా, మరోవైపు మార్క్సిస్టుల భౌతికవాదం పాత్ర కూడా ఉంది. భౌతికవాద చరిత్రకారులు మూస పద్ధతిలో ఐరోపాను అనుకరిస్తూ ఉత్పత్తి వ్యవస్థలో ఉన్న మార్పులను వివరించే ప్రయత్నం చేశారే తప్ప ఈ దేశంలో ప్రధానమైన ఉత్పత్తేతర ఆర్థిక కేంద్రంగా ఉన్న గుడి పాత్రను, దాని నిర్వాహకులైన బ్రాహ్మణీయ కులాల సాంస్కృతిక ఆధిపత్య వ్యవస్థను విశ్లేషించే ప్రయత్నం చేయలేదు. చలం గారి ఈ రచనతో ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న తెలుగు చరిత్రంతా మనదికాని మన చరిత్రగా తేటతెల్లమయింది. వీరి చారిత్రక సామాజిక విమర్శనా పద్ధతి మనుగడలో ఉన్న అసంబద్ధ చరిత్రల ముసుగును ఒకటొకటిగా తొలగించి, ఒక కొత్త శాస్త్రీయ దృక్పథాన్ని నెలకొల్పింది. దీని ద్వారా నేడు కొనసాగుతున్న సాంస్కృతిక విలువలను, ఆచారాలను చారిత్రక ఆధారాలతో పూర్వపక్షం చేసి చూపారు కెఎస్ చలం. తద్వారా బ్రాహ్మణీయ కులాలను, వారి సాంస్కృతిక%--%రాజకీయ ఆధిపత్యాలను ఎండగట్టారు. ఈ చరిత్ర పర్యంతం ధిక్కార పతాకాలను ఎగురవేస్తూనే ఉన్న ఈ దేశ మూలవాసులైన అనేక ఆదివాసీ తెగలకు, వారి చారిత్రక వారసత్వ కొనసాగింపు అయిన అట్టడుగు పీడిత కులాలకు చారిత్రక సాధికారతను అందించారు. అనేక చారిత్రక ఆధారాలను, శాసనాలను, జీనోమ్ ప్రాజెక్టు ద్వారా డిఎన్ఎ నివేదికలను, విదేశీ యాత్రికుల రచనలను, స్థల కాల విశేషాలను, జనజీవనంలో సజీవంగా ఉన్న వివిధ నానుడులను, ఇతర పరిశోధక రచనలను, పరిశోధన పద్ధతులను ఉపయోగించి చేసిన ఈ పరిశోధనాత్మక రచన తెలుగుజాతి కీర్తి కిరీటంలో ఒక కలికితురాయి. కుల రహిత జాతీయ సమాజ నిర్మాణానికి జరిగే సబ్బండ కులాల ప్రజల పోరాటపు అమ్ములపొదిలో ఇది ఒక మంచి అణ్వాయుధం. ప్రత్యామ్నాయ ప్రాపంచిక దృక్పథాన్ని అందించిన త్రికళింగ దేశ చరిత్ర రచనను ప్రేమతో ఆహ్వానిస్తూ రచయితను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. భూమి బుక్ ట్రస్ట్ ప్రచురించిన ఈ పరిశోధక చరిత్ర అందరూ చదవాల్సిన గ్రంథం.

## ఎస్టీయూ మండల అధ్యక్షులుగా ఎగ్యారపు వెంకటేష్



మల్లాపూర్, అక్టోబర్ 01 ( ప్రజాపాలన ప్రతినిధి ):రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (ఎస్టీయూ) మండల శాఖ ఎన్నికలు మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగాయి. ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సాయి కుమార్, పరిశీలకులుగా శివరామ కృష్ణ వ్యవహారించారు. సభ్యులంతా కలిసి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎగ్యారపు వెంకటేష్ (ప్రా.పా సిర్పూర్), ప్రధాన కార్యదర్శిగా దారవేని జీవన్ (ప్రా.పా చిట్టాపుర్), జిల్లా కౌన్సిలర్ గా పుప్పాల రాజేందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పుప్పాల మధు, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్, శోభ, అనిత లను జాయింట్ సెక్రటరీ లుగా భవాని, శ్రీకాంత్, సతీష్, అదనపు సెక్రటరీ గా వెంకట రమణ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎగ్యరపు వెంకటేష్ గారు మాట్లాడుతూ ఉద్యోగులకు వెంటనే కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమును వెంటనే రద్దు పరచి పాత పెన్షన్ విధానమును వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డిఎస్పీ



కోరుట్ల, అక్టోబర్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):మెట్ పల్లి డిఎస్పీగా నియామకమైన రవీందర్ రెడ్డి శుక్రవారం రోజున హైదరాబాద్ లోని కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## ప్రపంచ రక్తదాన దినోత్సవం - కన్నీటిదార తుడవగా కదలిరా



కరీంనగర్, అక్టోబర్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎస్.ఆర్.ఆర్ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు వెంకటరమణ స్వామి మరియు సేవ్ ద లైఫ్ పౌండేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మన మాత ఆశీస్సులు ప్రతి రోజూ ఎంతో మంది గర్భిణీ స్త్రీలు మరియు వివిధ రకాల ప్రజలు రక్తం అందక ఇబ్బంది పడుతున్న సందర్భంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయదలచుకున్నరు. ఈ కార్యక్రమానికి అక్టోబర్ 01 శుక్రవారం రోజున స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని వేడుకోగా రక్తదానంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేకర్, అశోక్, అజమ్,వెంకటరమణ, శ్రీకాంత్ పలుగొన్నారు.

## 37వ వార్డులో 21 స్త్రీనిధి సంఘాలకు చెక్కులను పంపిణీ: మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రావణి



జగిత్యాల, అక్టోబర్, 01( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ 37వ వార్డులో ధైర్యలక్ష్మి స్లమ్ సమాఖ్య లోని 21 మహిళ సంఘాలకు స్త్రీనిధి ద్వారా నలభై లక్షల రూపాయల విలువగల చెక్కులను మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ. శ్రావణి ప్రవీణ్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వరూప రాణి, మెప్మా ఏ.ఓ శ్రీనివాస్ గౌడ్, స్త్రీనిది మేనేజర్ మారుతి, డిఎంసి సునీత, టీఎంసీ రజిత, టి.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ అరుణ, సీవో లు, ఆర్పీ, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే రవిశంకర్



కొడిమ్యాల, అక్టోబర్ 01 (ప్రజా పాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు 26 లక్షల 3116 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రవిశంకర్ మరియు ఎమ్మార్వో స్వర్ణ, ఎంపిడివో, సింగిల్విండో ఛైర్మన్ రాజ నర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారావు, వైస్ ఎంపీపీ పార్లపల్లి ప్రసాద్, సర్పంచులు మరియు ఎంపీటీసీలు తెరాస అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు రోడ్ల శరత్ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 న జరిగే విద్యార్థి నిరుద్యోగ సైరన్ ను జయప్రదంచేయండి: వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



ఎర్రుపాలెం అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క తలపెట్టిన అక్టోబర్ 2న హైదరాబాదులో విద్యార్థి నిరుద్యోగ సైరన్ కార్యక్రమం. దిల్ శుక్ నగర్ రాజీవ్ చౌక్ నుండి ఎల్బీనగర్ శ్రీకాంతాచారి చౌరస్తా వరకు పాదయాత్ర కలదు, అనంతరం విద్యార్థి నిరుద్యోగ సమస్యలపైన సభ కార్యక్రమం కలదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మధిర నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈసమావేశంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండానరసింహారావు,%×చీుఖజ% అధ్యక్షుడు శీలం నర్సిరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు కడియం శ్రీనివాసరావు, మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, %ూజ% సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, గాంధీ పదం రావూరి నాగబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వినికిడి బుద్ధిమాంద్యం కిట్స్ పంపిణీ: జిల్లా విద్యాధికారిణి రేణుక దేవి



వికారాబాద్ బ్యూరో 0 1 అక్టోబర్ ప్రజా పాలన : వినికిడి బుద్ధిమాంద్యం విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశామని జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి యంత్రాలను మరియు బుద్ధిమాంద్యం గల విద్యార్థులకు బుద్ధిమాంద్యం కిట్స్ ను రాష్ట్ర సమగ్ర శిక్ష తరపున జిల్లా విద్యాధికారి శ్రీమతి జి రేణుక దేవి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిణి రేణుక దేవి మాట్లాడుతూ ఈ పరికరాలు వినికిడి మరియు బుద్ధిమాంద్యం గల విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలిపినారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు పై ఉపకరణాలు మీ విద్యార్థులు నిత్యం వాడే విధంగా చూడాలని తెలపడం జరిగింది. వారిలో ఆత్మస్థైర్యం నింపాలని వారు కూడా ఉన్నత చదువులు చదివి వారి భవిష్యత్తు బాగా ఉండే విధంగా చూడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జి. రవి, వికారాబాద్ మండల విద్యాధికారి బాబు, జిల్లాలోని సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్స్, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి: సిపిఎం




వలిగొండ అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రంలో శుక్రవారం శివ సాయి ఫంక్షన్ హాల్ లో సిపిఎం 7వ మండల సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దొంగ చాటున తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దుచేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వేముల మహేందర్ ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు గ్యాస్,డీజిల్ ధరలు పెంచి ప్రజలపై బారులు మోపుతున్నారు.ఆ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ,కల్లూరి మల్లేశం,మాటూరి బాలరాజు,బట్టుపల్లి అనురాధ,మండల కార్యదర్శి మద్దెల రాజయ్య,సిర్పంగి స్వామి,తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకట్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,సురేష్,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు కొత్త హరీష్, కార్యదర్శి నేరెళ్ల రమేష్**
**మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి**



వెల్గటూర్, అక్టోబర్ 01(ప్రజా పాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం శాఖాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొత్త హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రోజు లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో శాఖ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగినట్లు ఇందులో ప్రెసిడెంట్ గా కొత్త హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. వైస్ ప్రెసిడెంట్ గా పంజాల తిరుపతిని, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రమేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎం.డి అప్సర్, వైస్ ప్రెసిడెంట్ గా రంగం సాయి కుమార్ (చింటూ) కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు ,సందీప్ రెడ్డి, పుదేరి రమేష్,మెరుగు నరేష్ ,గుమ్ముల వెంకటేష్ ,లక్ష్మణ్ , అన్నమనేని సత్యనారాయణ రావు, తిరుపతి, శశి పోశయ్య , సీనియర్ నాయకులు పంజాల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాఖాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పని రవి, చంద్రయ్య, ఎం.డి ఇమ్రాన్ ,తనుగుల కొమురయ్య, అశోక్,శీను,రమేష్, ఖాజామియా, జిడ్డు సాగర్, అమిత్, నేల తిరుపతి, ఆవునూరి అనిల్, గర్వందుల శ్రీకాంత్,జలీల్, హకీమ్, ఇబ్రహీం, మాడుగుల రవి, అనుమల శ్రీనివాస్, అసిఫ్,మణిదీప్, అప్సర్,బుర్ర సాయి చరణ్ గౌడ్,మధు,వినీత్ పాల్గున్నారు.

# జాతీయ స్థాయి కవిత పోటీ విజేతలు




వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మనుమ సిద్ది కవన వేదిక జాతీయ అధ్యక్షుడు దుప్పటి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి నల్లురమేష్, కార్యదర్శి జగన్నాధం రాంమోహన్ ల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సత్యాన్వేషి అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన కవిత పోటీలో నేడు ఫలితాలను ప్రకటించడం జరిగిందని మనుమసిద్ది కవన వేదిక రాష్ట్ర ప్రచారకార్యదర్శి,కవి,నాశబోయిన నరసింహ(నాన) అన్నారు. విజేతలుగా ఎంపికైన కవులు: 1.కిలపర్తి దాలినాయడు – విజయనగరం,2.కోరాడ అప్పలరాజు – వైజాగ్,3.అన్నం శివకృష్ణ ప్రసాద్ – నెల్లూరు, 4.కాదంబరి శ్రీనివాసరావు – వైజాగ్,5.అయిత అనిత – జగిత్యాల,6.యర్రాబత్తిన మునీంద్ర నెల్లూరు,7. దేవనపల్లి ఓగన్న – మహారాష్ట్ర,8.అమృతవల్లి అవధానం – ప్రొద్దుటూరు,9.నెల్లుట్ల లావణ్య – వరంగల్,10.బత్తిన గీతాకుమారి – ఖమ్మం.విజేతలకు రేపు జ్ఞాపికలు అందించడం జరుగుతుందని,మరియు పాల్గొన్న కవులందరికీ మనుమసిద్ధి కవన వేదిక జాతీయ కార్యవర్గం హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన యాదయ్య



మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి : అక్టోబర్ మధిరమండలం వంగవీటి గ్రామంలో ఖమ్మం యాదయ్య యంఈవి ఎస్ వంగవీడు పాఠశాలను సందర్శించి.ప్రతి తరగతికి వెళ్లి ,పిల్లలతో మమేకమై ప్రశ్నలను అడిగి,వారిచే నల్లబల్లపై లెక్కలు,ఇంగ్లీష్, తెలుగు లో సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాల ఆవరణను మొత్తం పరిశీలించి,మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు.పాఠశాల రికార్డ్స్ ను,%జూతీవ్ వర్% పేపర్స్ ను,విద్యార్థుల నోట్ బుక్స్ ను పరిశీలించి పూర్తి సంతృప్తి ని వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి వై ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ,మాజీ సర్పంచ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు వెంకట్ రావు జన్మదిన వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బండారు వెంకట్ రావు జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యకర్తలు ,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి కార్యాలయంలో కేకు కట్ చేయించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ గీత సెల్ కన్వీనర్ తాళ్ల బాల కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరీ కుమారస్వామి, ఉలు గొండ నారాయణదాసు, నరసింహారెడ్డి ,పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, శైలేందర్ ,వేముల తిరుపతయ్య, బద్రీనాథ్, పాడిగం నగేష్, తమ్మలి రవి, కందగట్ల దయానంద్ రెడ్డి, పరశురాం, ప్రభాకర్ రెడ్డి, జాకరియ, దత్త బాలురే, జట్ట సాయి ధీరజ్, ఈ ప్రభాకర్, పాల్గొన్నారు.

## మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**డిఆర్డిఓ క్రిష్ణన్, ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్**



వికారాబాద్ బ్యూరో 01 అక్టోబర్ ప్రజాపాలన : మొక్కలు నాటే లక్ష్యాన్ని త్వరరగా పూర్తి చేయాలని డిఆర్డిఓ క్రిష్ణన్ ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ లు తెలిపారు. శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన రావులపల్లి గ్రామాన్ని సందర్శించి, గ్రామ సర్పంచ్ దేవమ్మ అబ్రహామ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈరోజు వరకు 25 వేల వరకు మొక్కలు నాటడం అభినందనీయమని కొనియాడారు. ఇంకా 6 వేల మొక్కలను త్వరగా నాటాలని సూచించారు. మొక్కలకు నీరందించుటకు ఒక బోరుబావిని మంజూరు చేయాలని కోరారని వివరించారు. ట్యాంకర్ తో నీళ్ళు పోయించడానికి లక్షా పదకొండువేల రూపాయలు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ఎంపిపి భట్టు లలిత రమేష్, ఎంపిటిసి రవీందర్, కో ఆప్షన్ మెంబర్ సోహేల్, ఎంపిఓ సోమలింగం, ఏపిఒ అంజి రెడ్డి, కార్య దర్శి స్వప్న రవి, శ్రీశైలం, టిఏ వెంకటేష్, బలవంత రెడ్డి, విష్ణు , భాస్కర్ తదితరులు పాల్గున్నారు.

## లక్సెట్టిపెట్ లో బతుకమ్మ చీరలను పంపిణీ



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్01, ప్రజాపాలన.లక్సెట్టిపెట్ మున్సిపాలిటీ పరిధి లో ని ఇటిక్యాల్ 1,2,3,వార్డ్ ల లో శుక్రవారం డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ బతుకమ్మ కానుకగా చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూట పేద మహిళలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో నే మంచిర్యాల నియోజకవర్గం లోని అన్ని మండలాలలో చీరలను పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆడపడుచులు అందరూ సంతోషమం గా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్తె సత్తన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నగబూష్ణం, ఎంపీపీ మంగ చిన్నన్న, మండల ప్రెసిడెంట్ పింగళి రమేష్,రాకేష్,వార్డ్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంగ్రామ యాత్ర నేటితో ముగియనుంది



బాలాపూర్: అక్టోబర్1, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్ర రేపటితో తొలివిడత ముగియనుంది. సిద్దిపేట జిల్లా పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వరస్వామి ఆలయం నుంచి హుస్నాబాద్ కు సంజయ్ తో కలిసి పాదయాత్రలో అందెల శ్రీరాములు యాదవ్. బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.... రేపటితో ముగియనున్న పాదయాత్రపై సంజయ్ తో చర్చించారు. భారీ వర్షాలు కురిసినా ఎక్కడా పాదయాత్ర ఆగకుండా ముందుకు సాగడం, ప్రజా సమస్యలపై అనేక వినతులు రావటం, పాదయాత్ర కొనసాగిన ప్రాంతాల్లో విశేష స్పందన లభించటంపై సంతోషం వ్యక్తం చేశారు శ్రీరాములు యాదవ్.ఆగస్టు 28న హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమై అక్టోబర్ 2న హుస్నాబాద్ లో ముగిస్తుందన్నారు. రేపటి ముగింపు సభకు ముఖ్య అతిథిగా స్మృతీఇరానీ వస్తున్నారని చెప్పారు.హుస్నాబాద్ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని.. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గ్రామాలు, కార్పొరేషన్స్ మున్సిపాలిటీ నుండి భాజపా శ్రేణులు భారీగా తరలి రావాలని కోరారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్విండో కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..... బిజెపి తెలంగాణ రథసారథి బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్రకు ముగింపు రోడ్ షో హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర లో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి జాతీయ అగ్రనేతలు రాష్ట్ర పదాదికారులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ రాష్ట్ర మంత్రులు, తదితర పెద్దలు సుమారు లక్ష మంది ప్రజలు ఈ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు.... ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఒక చరిత్రాత్మకమైన ఘటన గా ఈ సభ నిలవబోతుందిని అన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## పార్టీని ప్రతిష్ట చేస్తాం: అల్వాల్ వెంకట్ రెడ్డి, మడుపు వేణుగోపాల్



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణా రాష్ట్ర సమగ్రఅభివృద్ధి సాదించలంటె టిఆర్ఎస్ పార్టి శాశ్వతంగా అధికారము లొ ఉండలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు అన్నరు.ఇబ్రహీంపట్నం లొని6,20,22,23 వార్డ్ ల టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావెషనికి ముఖ్య అథిది విచ్చేసిన స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగ కెసిఅర్ సంక్షేమ పథకాలు అందచెస్తు దేశనికె అదర్షంగా నిలిచాడని అమె అన్నరు..మున్సిపాలిటీ టిఆర్ఎస్ అధ్యక్షడు అల్వాల్ వెంకటరెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ ప్రదాన కార్యదర్శి వెణుగొపాల్ రావు అధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమం నకు హజరైన వైస్ చైర్మన్ అకుల యదగిరి మాట్లాడుతూ ప్రజలకొసము నిరంతరము పాటుపడుతున్న ప్రభుత్వానికి పార్టి కి ప్రజల పూర్తి మద్దతు లబించె విదంగా పార్టి కార్యకర్తలు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.. అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో ఎక్కడ జరగని విదంగా %మీూా% కిషన్ రెడ్డి గారి అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియొజక వర్గం అభివృద్ధి సాదిస్తుందని అన్నరు..రాబొయె రొజులలొ పార్మసిటి పుర్తి అయిన తర్వత నియొజకవర్గం లొని ప్రతి గ్రామము లొ యువత ఉద్యోగ అవకాషలు వస్తాయని అన్నారు..ప్రదాన కార్య దర్షి వెణుగొపాల్ రావు మాట్లాడుతూ %మీూా% మంచిరెడ్డ కిషన్ రెడ్డి గా కృషి వల్ల ఇప్పటికె అనెక జాతియ స్థాయి సంస్థలు ఇబ్రహీంపట్నం కు వచ్చయని రాబొయె రొజులలొ మన ప్రాంతాలలొ పుడ్ ప్రససింగ్ పరిశ్రమ లుతొపాటు అంతర్జాతీయ స్థాయిలో ఇబ్రహీంపట్నం పెరు మారుమొగబొతుందని తెల్పరు..ఈ కార్యక్రమం లొ రాష్ట్ర మహిళ కౌన్సిల్ అసొషియెషన్ అధ్యక్షరాలు నిలము శ్వెత బాలు,కౌన్సిలర్ బాను బాబు, మహిళ విబాగము అధ్యక్షరాలు మమతా శ్రీనివాస్ రెడ్డి,తాళ్ల మహెష్, భర్ల జగదిశ్వర్ యదవ్ ,యచారము రవిందర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోకప్పరి చందు, నిలమ బాలు,వార్డ్ అధ్యక్ష కార్యదర్షులు 6 వార్డు,కరుణకర్, 20 వార్డు గుంటి శ్రీనాద్,నాస శ్రవణ్ కుమర్,22, వార్డు చంద కరుణకర్,మిర్యల రవి,23 వార్డు డి నర్సంగ్ రావ్,నిలము వెంకటెష్ ,వి రవి మున్సిపాలిటీ ఉపాద్యక్షులు గుంటి బిమ్ రావు ,ముజకిర్,కార్యదర్షలు చింతము రాజెందర్,గాజుల గొపాల్,సిద్దము శివకుమార్, షబ్బిర్,సినియర్ నాయకులు కర్నె అరవిద్,తాళ్ల వెంకటెష్,చంద్రయ్య,చింతము బాల్ రాజ్, గుర్జని యదయ్య,తెల్జరి బాల్రాజ్ బిసి సెల్ కార్యదర్శి భాస్కర్, యువజన విబాగము కార్యదర్శి కొంద్రు మహెష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కరోనా వ్యాక్సిన్



బోనకల్: అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: మండలంపరిధిలోని రాపల్లి బీసీ కాలనీలో సర్పంచ్ మందరపు తిరుమల రావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటిలో ఉన్న వ్యక్తికి కరోనా వాక్సిన్ వేయిస్తూ దగ్గరుండి అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ప్రజలందరూ తప్పక వ్యాక్సిన్ వేయించుకోవాలని ఇంటింటి సర్వే నిర్వహిస్తూ వాక్సిన్ వల్ల ప్రయోజనాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడపు తిరుమల రావు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ సెక్రటరీ, వీఆర్ఏ వార్డ్ మెంబెర్లు ఎమ్ టీ ఆర్ అభిమానులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి



మధిర అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని గతంలో ఏర్పాటుచేసిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు యధావిధిగా అమలు చేయాలని సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి డిమాండ్ చేశారు శుక్రవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉ ఒదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చట్టాలు అమలు చేస్తే భవిష్యత్తులో రైతులు కూలీలుగా మారే అవకాశం ఉ ఒదన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న విద్యుత్ చట్టాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే విద్యుత్ చట్టాల వల్ల రైతులు ఏ విధంగా ఇబ్బందులు పడతారో తెలియజేసేందుకు రైతన్న సినిమాని రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 2వ తేదీన విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రజలందరూ ఆ సినిమాను ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ సమావేశంలో సిపిఎం సిపిఐ పట్టణ కార్యదర్శులు శీలం నరసింహారావు బెజవాడ రవి బాబు పాల్గొన్నారు

## పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఆధిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలన్ లో జరిగిన ప్రాతమిక పాఠశాల పేరెంట్స్ కమిటీ మీటింగ్. హాజరైన చైర్ పర్సన్ హార్తికా ప్రవీణ్ గౌడ్ . కొంగర కలన్ కు చెందిన దాత కాల్వకొలు రవీందర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రవీందర్ రెడ్డి హామీ ఇచ్చారు.పాఠశాలలో మూత్ర శాలలు శుభ్రం చేయడానికి స్కావెంజర్ కు రూ.2500, మరో ఇద్దరూ ప్రై వేటు ఉపాధ్యాయు లను కేటాయిస్తానని చెప్పారు.పాఠశాల అద్దాలు పగలకుండా మెష్ వెయిస్తానని చెప్పారు.గతంలో కూడా 2 గదులు నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్స్ చేయించానని తెలిపారు.ప్రభుత్వ విద్యార్థులకు దాతలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు కొత్త ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ లు శేఖర్, కొత్త యాదగిరి గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## పీర్జాదిగూడలో శ్రీకర హాస్పిటల్ ప్రారంభం



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి 23వ డివిజన్లో శ్రీకర హాస్పిటల్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన 8 బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని గవర్నర్ దత్తాత్రేయ ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. శ్రీకర హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అఖిల్ దాడి మాట్లాడుతూ శ్రీకర హాస్పిటల్ సుదీర్ఘ ప్రయాణంలో మరొక మణిహారం అని పీర్జాదిగూడలో 8వ బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి, అనంత రెడ్డి, దొంతిరి హరి శంకర్ రెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మోటే ఐలయ్య, బిజెపి నాయకులు కొండ కింది వాసుదేవ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మేడిపల్లి సిఐ అంజిరెడ్డి, రమా సరస్వతి, నిఖిల్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ ఈశ్వర్ పటేల్, ఇతర వైద్యులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లోని కామాక్షి పురం స్ట్రీట్ నెంబర్ 8 వద్ద రూ10 లక్షలతో (సేవరేజీ పైప్ లైన్ వర్క్) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామాక్షి పురం స్ట్రీట్ నెంబర్ 8 నుండి వాసవి నగర్ వరకు 10 లక్షల వ్యయంతో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, రామంతాపూర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు ఎం.డి. ముస్తాక్, టీఆర్ఎస్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, గరిక సుధాకర్, రేపాక కుమారస్వామి,డాక్టర్ బి. వి చారి, కాలనీ సీనియర్ నాయకులు మేక బుచ్చి రెడ్డి, నాగరాజు, కాలని అధ్యక్షులు తమ్ములి రవి, ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్, సుధాకర్ రెడ్డి, మరియు బిజెపి సీనియర్ నాయకులు రేవు నరసింహ కురుమ, వేముల వెంకట్ రెడ్డి, దుర్గేష్, లింగం పాల్గొన్నారు.

## పార్టీ కొరకు కృషి చేస్తా..



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల జగదీష్ మండల పార్టీసంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మండల పార్టీ కి ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో పార్టీని పెంపొందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల పార్టీ కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి



బాలాపూర్: అక్టోబర్1, ప్రజాపాలన ప్రతినిధి : కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేందుకు మహిళలు స్వయంశక్తితో ఎదగాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్ లోనీ రంగారెడ్డి జిల్లా జనశిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు టైలరింగ్ శిక్షణ తరగతులలో అవసరమైన మెటీరియలను 31వ డివిజన్ లో నున్న మహిళలకు జన శిక్షణ సంస్థాన్ వారితో కలిసి ముఖ్య అతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై ఆమె చేతుల మీదగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... సాటి మహిళలతో కలిసి మహిళ సమాజంలో స్వశక్తి తో ఎదగాలని మనకి మనంగా కుటుంబానికి చోదోడు వాదోడుగా ఉండేందుకు ఇటువంటి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ఆమె అన్నారు. ఇంట్లోనే ఖాళీ సమయాల్లో ఇటువంటి వాటిని తయారు చేసుకోవచ్చని ఆమె అన్నారు. కుట్టు మిషన్ ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని త్వద్వారా మహిళలు సైతం చిన్న తరహా వ్యాపారాలలో రాణించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, యశోద , మంజుల, గిరిజ, సోని, మీనాక్షి, శోభారాణి, యామిని, అనిత, ఉమ, అంబిక , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రావినూతలలో వ్యాక్సిన్ కేంద్రం ఏర్పాటు



బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి ఒకటో తేదీ అక్టోబర్:మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శుక్రవారం కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా పలువురికి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ పై అపోహలు వీడి ప్రతి ఒక్కరు వాక్సిన్ వేసుకోవాలని,కోవిడ్ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు లేవనిఅన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకొని రావినూతల గ్రామాన్ని కరోనా రహిత గ్రామంగా చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఏఎన్ఎమ్ లు, గ్రామ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు.. యూనియన్ల గుర్తింపులో వచ్చిన మార్పులు..

ఇప్పటి వరకు యాజమాన్యాలు యూనియన్ల గుర్తింపునకు 'కోడ్ ఆఫ్ డిసిప్లిన్' (ప్రవర్తనా నియమావళి)ను పాటించాయి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌కు చట్టబద్ధత లేదు. ఇది స్వచ్ఛందం. 1950, 60వ దశకాల్లో జరిగిన భారత కార్మిక మహాసభల సిఫార్సులు స్టాండింగ్ లేబర్ కమిటీ ఆమోదం పొందిన తరువాత కోడ్ ఆఫ్ డిసిప్లిన్ అమల్లోకి వచ్చింది. యూనియన్ల గుర్తింపు ఎన్నికలు మాత్రమే గాకుండా పారిశ్రామిక వివాదాల చట్టంలో ఉన్న "వర్క్స్ కమిటీలు" "ఫిర్యాదుల పరిష్కార కమిటీలు''-వాటి పని, మేనేజ్‌మెంట్ చేయకూడని పనులు, యూనియన్లు చేయకూడని పనులు కూడా కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో ఉన్నాయి.

'కోడ్ ఆఫ్ డిసిప్లిన్'లో ఉన్న యూనియన్ల గుర్తింపునకు సీక్రెట్ బ్యాలట్ నిర్వహించటం అనేది పారిశ్రామిక వివాదాల చట్టంలో లేని అంశం. కమిటీలు, అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీసెస్ (అన్యాయమైన కార్మిక పద్ధతులు) పారిశ్రామిక వివాదాల చట్టంలో పకడ్బందీగా ఉన్నాయి. మేనేజ్‌మెంట్ పాల్పడకూడని 16 ప్రధాన కార్మిక వ్యతిరేక చర్యలు, వాటి కింద మరలా 18 కార్మిక వ్యతిరేక ఉపచర్యలు ఉన్నాయి. యూనియన్లు పాల్పడకూడని 8 ప్రధాన, 2 ఉపచర్యలు మాత్రమే ఉన్నాయి. అన్యాయమైన కార్మిక పద్ధతులకు పాల్పడే యాజమాన్యాలకు పారిశ్రామిక వివాదాల చట్టంలో శిక్షలు ఉన్నాయి. కానీ యూనియన్లు గట్టిగా ఉన్నచోట మాత్రమే, కార్మికులు సంఘటితమై పోరాడిన చోటనే కార్మిక చట్టాలు కొంత వరకైనా అమలవుతున్నాయన్న సంగతి మనకు తెలుసు.

కార్మిక చట్టాలుగానీ, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ గానీ సరళీకరణ విధానాలు అమలు క్రమం మొదలైన తరువాత తుప్పు పట్టటం మొదలు పెట్టాయి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో ఎన్నికలను లేబరు డిపార్ట్‌మెంట్ సీక్రెట్ బ్యాలట్ పద్ధతిలో నిర్వహిస్తుంది. రిజిస్టరైన అన్ని కార్మిక సంఘాలు ఎన్నికల్లో పాల్గొంటాయి. పోలైన ఓట్లలో మెజార్టీ ఓట్లు తెచ్చుకున్న సంఘం రెండు సంవత్సరాల పాటు గుర్తింపు సంఘంగా వ్యవహరిస్తుంది. ఇటీవల కాలంలో యూనియన్లు గట్టిగా ఉన్నచోట, యాజమాన్యాలు సిద్ధమైన చోట మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయి. యాజమాన్యాలు సిద్ధపకడపోతే స్వచ్ఛందం కాబట్టి చేయగలిగింది లేదు.

1926 ట్రేడ్ యూనియన్ల చట్టం, 1947 పారిశ్రామిక వివాదాల చట్టం మరియు 1946 ఇండిస్టియల్ ఎంప్లాయిమెంట్ (స్టాండింగ్ ఆర్డర్స్) చట్టం 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో విలీనమైనాయి. కొత్తగా పార్లమెంట్‌లో పాసయిన నాలుగు కోడ్‌లు కూడా చట్టాలే అన్న సంగతి మరచిపోకూడదు.

పారిశ్రామిక సంబంధాల కోడ్ లోని ట్రేడ్ యూనియన్ల భాగంలో యూనియన్ల గుర్తింపుకు సంబంధించిన సెక్షన్లు ఉన్నాయి. యూనియన్ల గుర్తింపునకు సంబంధించిన నిబంధనలు కూడా కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రూల్స్ సిద్ధం చేసిన తరువాత పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలులోకి వస్తుంది.

పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో యూనియన్ల గర్తింపు ఎన్నికలకు చట్టబద్ధత వచ్చింది. సంస్థలో ఒకే రిజిష్టర్డ్ యూనియన్ వుంటే దానికి యజమాని గర్తింపునిస్తాడు. అయితే దానికి మస్టర్ రోల్ (పర్మినెంట్ వర్కర్స్)లో ఉన్న కార్మికుల్లో 35 శాతం కనీస సభ్యత్వం వుండాలి. ఒకటి కంటే ఎక్కువ యూనియన్లు వుంటే యజమాని ఒక స్వతంత్ర వ్యక్తిని ఎన్నికల అధికారిగా నియమిస్తాడు. ఆ ఎన్నికల అధికారి కార్మికుల సంఖ్యను బట్టి తనకు తోడుగా మరి కొంత మందిని ఎన్నికల అధికారులుగా నియమించుకోవచ్చు. ఎన్నికల ఖర్చును యజమాని భరించాలి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ కింద గుర్తింపు పొందిన కార్మిక సంఘం కాలపరిమితి ముగియటానికి మూడు నెలల ముందుగానే కొత్త కోడ్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ (వెరిఫికేషన్) ప్రారంభం కావాలి. వెరిఫికేషన్ ఎన్నికల్లో మొత్తం ఓట్లు (ఓటర్ల జాబితా)లో 51 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు పొందిన సంఘం ఒక్క దానికే గుర్తింపు వస్తుంది. అలా లేనప్పుడు మొత్తం ఓట్లలో ప్రతి 20 శాతం ఓట్లకు ఒక స్థానం చొప్పున నెగోషియేటింగ్ కౌన్సిల్ (చర్చల వేదిక)లో యూనియన్లకు స్థానం కల్పిస్తారు. ఒక యూనియన్ లేదా నెగోషియేటింగ్ కౌన్సిల్‌కు 3 సంవత్సరాల కాలపరిమితి వుంటుంది. యజమాని మరియు కార్మిక సంఘాల ఆమోదంతో దీన్ని 5 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు. గుర్తింపు పొందిన సంఘం లేదా నెగోషియేటింగ్ కౌన్సిల్-వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రత కేటగిరీలు, బదిలీలు, ప్రమోషన్లు తదితర అంశాలపై చర్చించి ఒప్పందాలు చేసుకుంటాయి. కనీసం 20 శాతం ఓట్లు రాని సంఘానికి నెగోషియేటింగ్ కౌన్సిల్‌లో స్థానం ఉండదు. కనీసం 20 శాతం ఓట్లు రావాలన్నా కూడా 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు యూనియన్‌లో సభ్యులుగా ఉండాలి.

కొత్త కోడ్‌లో ఉన్న లోపాలు - ప్రమాదాలు

గుర్తింపు ఎన్నికలకు చట్టబద్ధత వచ్చినప్పటికీ అనేక కార్మిక వ్యతిరేక నియమాలు దానిలో ఉన్నాయి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం పోలయిన ఓట్లలో మెజార్టీ తెచ్చుకున్న సంఘం గుర్తింపు పొందుతుంది. గుర్తింపు పొందిన సంఘం 2 సంవత్సరాలు కొనసాగుతుంది. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో లేబర్ అధికారి ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు. కానీ పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో గుర్తింపు ఎన్నికల ప్రక్రియ యజమానికి అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా రూపొందింది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ కోసం ఒక ప్రైవేట్ స్వతంత్ర వ్యక్తిని యజమాని వెరిఫికేషన్ అధికారిగా నియమిస్తారు.

మస్టర్ రోల్‌లో ఉన్న కార్మికులతో ఓటర్ల జాబితా తయారు చేసి యజమాని ఎన్నికల అధికారికి పంపిస్తాడు. కార్మిక సంఘాల ముందు ఆ లిస్టును పెట్టి వెరిఫికేషన్ అధికారి ఓటర్ల జాబితాను ఫైనలైజ్ చేసి నోటీసు బోర్డులో పెడతారు. యజమాని, కార్మిక సంఘాల ఆమోదంతో ఎన్నికల తేదీ, సమయం, స్థలం నిర్ణయిమవుతుంది.




పోలైన ఓట్లలో కాకుండా మొత్తం ఓట్లలో ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి గుర్తింపు రావటం ప్రతికూల అంశం. గుర్తింపు పొందిన సంఘం లేదా నెగోషియేటింగ్ కౌన్సిల్ కాలపరిమితి కనీసం 3 నుండి 5 సంవత్సరాలకు పెంచటం వలన కార్మికులకు నష్టం. ఎన్నికల ప్రక్రియలో లేబర్ డిపార్ట్‌మెంట్ జోక్యం లేకపోవటం కార్మికులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి వస్తుంది. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో లేబర్ కోర్టులు రద్దయినాయి. ఇక ట్రిబ్యునల్‌కు పోవటమే దిక్కు. ప్రైవేట్ యాజమాన్య ఒత్తిడులకు కార్మికులు తట్టుకుని నిలబడాలి. కార్మిక సంఘాలతో సంబంధం లేని ఆ స్వతంత్ర వెరిఫికేషన్ అధికారి ఎవరనేది కోడ్ నిబంధనలలో స్పష్టత లేదు.

కోడ్ పార్లమెంట్‌లో పాసయింది కాబట్టి చేయగలిగింది లేదు. నిబంధనలు కూడా తదనుగుణంగా ఉన్నాయి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ మాదిరిగానే పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో కూడా పర్మినెంట్ కార్మికులకే ఓటింగ్ హక్కులు ఉన్నాయి. కాంట్రాక్టు, బదిలీ, టెంపరరీ, డెయిలీ వేజ్ కార్మికులు హాజరు పట్టీలో ఉండరు కాబట్టి వారికి ఓటింగ్ హక్కులు ఉండవు. మెజార్టీ కార్మికులు అంతకు ముందు లాగనే తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని కోల్పోతారు. పశ్చిమ బెంగాల్, కేరళ వామపక్ష ప్రభుత్వాలు తాము కార్మికుల పక్షమేనని నిరూపించాయి. 1983లో పశ్చిమ బెంగాల్, 2010లో కేరళ వామపక్ష ప్రభుత్వాలు ట్రేడ్ యూనియన్ చట్టాలను సవరించి రహస్య బ్యాలట్ పద్ధతిలో గుర్తింపు ఎన్నికలు కార్మిక అధికారులు నిర్వహించే బాధ్యత పెట్టాయి. కార్మికుల నిర్వచనం కిందికి వచ్చే కార్మికులందరికీ కూడా ఓటు హక్కు కల్పించాయి.

మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్ట మార్పులు చేసిన నేటి పరిస్థితుల్లో కార్మిక సంఘాలు మరింత చురుగ్గా పని చేయాలి. కార్మికులందరూ యూనియన్లలో సంఘటితంగాకుండా, మిగిలి ఉన్న హక్కులనైనా అమలు చేయించుకోటానికి పోరాటాలు చేయకుండా కార్మిక హక్కులకు రక్షణ ఉండదు. కార్మికులు సంఘటితమై పోరాడితే కార్మిక వ్యతిరేక నిబంధనలు ఆటంకం కాబోవు.

బ్రిటీషు పరిపాలనా కాలంలో కార్మిక చట్టాలు లేనప్పుడు కూడా వేతనాలు, పని పరిస్థితుల కోసం పెద్ద ఎత్తున కార్మిక పోరాటాలు చెలరేగాయి. వాటిని అదుపులో పెట్టటానికే నిబంధనల రూపంలో కార్మిక చట్టాలు వచ్చాయనేది గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి కార్మిక హక్కులనేవి ఎవరో పెట్టిన భిక్ష కాదు. పోరాడి సాధించుకున్నవి. ఎవరో తీసేస్తే పోయేవి కూడా కావు. కావలసిందల్లా కార్మికులంతా సంఘటితం కావటం...దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటం...మినహా కార్మిక హక్కులు కాపాడుకోటానికి, వాటి అమలు కోసం మరో దారి లేదు.

# హుజూరాబాద్ లో నిధుల వెల్లువ

కరీంనగర్, అక్టోబరు 1 :టీఆర్ఎస్ పార్టీలో, కేసీఆర్ సర్కారులో కీలకంగా ఉన్న ఈటల రాజేందర్ ఆ పార్టీకి, ఆ ప్రభుత్వానికి దూరం కావడం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో ఈ సెగ్మెంట్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తుందనే అభిప్రాయాలూ వ్యక్తమయ్యాయి. గెలుపు అటు ఈటలకు, ఇటు కేసీఆర్‌కు, టీఆర్ఎస్‌కు ప్రతిష్టా త్మకంగా తయారైంది. దీంతో ప్రభుత్వం ఇక్కడ నిధుల వరదను పారించింది. సంచలనాత్మక పథకాలనూ ప్రవేశపెట్టింది. మునుపెన్నడూ లేని విధంగా హుజూరాబాద్‌కు అనధికారికంగా ఒక బడ్జెట్‌నే రూపొందించింది. రెండు నెలల వ్యవధిలోనే భారీగా నిధులను విడుదల చేసింది. వెరసి ఒక చరిత్రనే సృష్టించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క ఏడాది.. అందులోనూ రెండు నెలల కాలంలో ఏకంగా రూ. 960 కోట్లు కేటాయించారు. ఇందులోనూ రూ. 410 కోట్ల బిల్లులు ఇప్పటికే చెల్లించారు. ఇంకో రూ. 190 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చారు. ఉప ఎన్నికలో గెలుపు కోసం హుజూరాబాద్?లో సర్కారు సొమ్ము కుంభవృష్టి కురిసినట్లు కురిసింది. గ్రామాల్లో ఇంటింటికీ సీసీ రోడ్లు నిర్మించారు. డ్రైనేజీలు ఏర్పాటయ్యాయి. వీధిలైట్లు వెలిగించారు. ఈ సంక్షేమ పథకాలకు అదనంగా రూ. 10 కోట్ల వరకు విద్యుత్? శాఖ ఈ సెగ్మెంట్‌లో పనులు చేసింది. ఏండ్ల నుంచి పెండింగ్?లో ఉన్న మీటర్లు, వ్యవసాయ విద్యుత్? కనెక్షన్లు ఇచ్చారు. నాగార్జున సాగర్ ఉప ఎన్నిక తర్వాత గొర్రెల పంపిణీ ఆగిపోయింది. అప్పటికే దాదాపు 32 వేల మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించి రెడీగా ఉన్నారు. కానీ ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయలేదు. కానీ హుజురాబాద్? వేదికగా రెండో విడుత గొర్రెల పంపిణీ మొదలైంది. దీని కోసం రూ. 6 వేల కోట్లను కేటాయిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇదే క్రమంలో హుజురాబాద్? నియోజకవర్గంలో 2874 మంది డీడీలు చెల్లించిన వారికి గొర్రెలిచ్చారు. ఈ సెగ్మెంట్?లో మొత్తం 4,500 లబ్ధిదారులకు రూ. 78.75 కోట్లతో గొర్లు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇక దళిత బంధు పథకం హుజురాబాద్? కోసమే పురుడు పోసుకుంది. ఇప్పటికే ఈ నియోజకవర్గానికి రూ. 2వేల కోట్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ స్కీం పైలట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌లో ప్రయోగాలు చేసింది. దీనికి ప్రధాన కారణం ఇక్కడ సుమారు 40 వేలకుపైగా దళితుల ఓట్లు ఉండటమే. 'దళిత బంధు' పథకానికి రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు రూ. 1,200 కోట్లను ఖర్చు పెట్టాలనుకుంటున్న ప్రభుత్వం కేవలం హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం గరిష్ఠంగా సుమారు రూ. 2,000 కోట్లను ఖర్చు చేస్తోంది. రాష్ట్రం మొత్తంమీద ఈ పథకం కింద చేయాలనుకుంటున్న ఖర్చు కంటే ఒక్క హుజూరాబాద్ నియోజక వర్గానికే ఎక్కువ కేటాయించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ వరకు ప్రభుత్వం సుమారు రూ. 220 కోట్లకు పైగానే వెచ్చిస్తోంది. వీటిలో 90 శాతం నిధులకు ఆర్థిక అనుమతులు మంజూరు చేసింది. పంచాయతీ భవనాలకు నిధులిచ్చారు. కొత్త పంచాయతీ భవనాల నిర్మాణాలు మొదలయ్యాయి. ఈ సెగ్మెంట్?లో మొత్తం సంక్షేమ పథకాల నిధుల కింద ఇప్పటికే సుమారు రూ. 410 కోట్ల మేర విడుదలయ్యాయి. మానేరు రివర్ ఫ్రంట్ పథకానికి రూ. 310 కోట్లు, హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లకు రూ. 35 కోట్లు, జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 30 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఇక రాష్ట్రంలో ఆసరా పింఛన్లకు వయో పరిమితిని 57 ఏళ్ళకు కుదించినా.. అంతటా బ్యాన్? విధించింది. కానీ హుజురాబాద్‌కు మాత్రం దరఖాస్తు చేసుకున్న వెంటనే విడుదల చేసింది. మరోవైపు కొత్త రేషన్? కార్డులు, కొత్త పింఛన్లు విడుదలయ్యాయి. అంతే కాకుండా మహిళా సంఘాలకు భవనాలు ఇచ్చారు. ఏడేండ్ల నుంచి పునాదుల్లో మూలుగుతున్న మహిళా సంఘ భవనాలను ఇటీవల పూర్తి చేసేందుకు అదనపు నిధులిచ్చారు. మరోవైపు 2018 నుంచి మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ ఇవ్వని ప్రభుత్వం.. హుజురాబాద్? నియోజకవర్గంలో మాత్రం రూ. 120 కోట్లు చెల్లించింది. వీటిని మంత్రులు అంగరంగ వైభవంగా పంపిణీ చేశారు. ఇక కుల సంఘాలకు భవనాలకు భూమితో పాటుగా రూ. 50 లక్షల నుండి కోటి రూపాయలను కూడా ఇస్తున్నారు. ఏండ్ల నుంచి పెండింగ్?లో ఉన్న ఆటో గ్యారేజికి మూడు ఎకరాల స్థలం పత్రాలు కూడా అందించారు. అయితే దళితబంధు ప్రభావం మిగతా కులాలపై పడకుండా జాగ్రత్తలు తీసుకునే క్రమంలో అన్ని కులాలకు ఈ చాన్స్? దక్కింది. ఉపఎన్నిక పరిధిలో ఏ వర్గమూ నొచ్చుకోకుండా వారిని సంతృప్తి పరిచేందుకు కష్టపడ్డారు. దీంతో ఇక్కడ కుల సంఘాలు అడిగితే.. కాదనకుండా హామీలు కురిపిస్తున్నారు. యాదవ సామాజికవర్గాలకు గొర్రెలను పంపిణీ చేశారు. యాదవ భవనాలు కట్టేందుకు స్థలంతోపాటు నిధులు కూడా ఇచ్చారు. పద్మశాలీ, నాయిబ్రాహ్మణ, రెడ్డి, కాపు, వైశ్య, గౌడ సామాజికవర్గాలకు చెందిన ప్రతినిధులతోనూ మంత్రులు నిత్యం సమావేశాలు నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈటల రాజేందర్ సామాజికవర్గమైన ముదిరాజ్ కులంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇటీవల రెడ్డి కుల ఆత్మీయ సభను సైతం నిర్వహించారు. ఈ కుల సంఘాల కోసం దాదాపు రూ. 15 కోట్ల వరకు వెచ్చించారు. నియోజక వర్గంలో 46 వేల మంది ఎస్సీ ఓటర్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. ఆ తరువాత అత్యధికంగా మున్నూరుకాపు ఓటర్లు 29 వేల వరకు ఉన్నట్లు అంచనా. ఇతర సామాజిక వర్గాల్లో పద్మశాలి (26 వేలు), గౌడ (24 వేలు), ముదిరాజ్ (23 వేలు), యాదవ (22 వేలు)తోపాటు రెడ్డి (22,600) సామాజిక వర్గాలకు కూడా గెలుపు, ఓటములను ప్రభావితం చేసే స్థాయి ఓటర్లున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు నాయీ బ్రాహ్మణ, ఎస్టీలు, రజక, మైనారిటీ తదితర వర్గాలకు చెందిన వారు 35 వేల వరకు ఉంటారని అంచనా. మున్నూరు కాపు, రజక సామాజిక వర్గాల ఆత్మగౌరవ భవనాలకు ఎకరా స్థలం, రూ.50 లక్షల నిధులు చొప్పున ఇచ్చారు. గౌడ సంఘానికి ఎకరా స్థలంతో పాటు రూ. కోటిని మంజూరు ఉత్తర్వులను మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు గంగుల, కొప్పుల అందించారు. మహిళా ఆత్మగౌరవ భవనానికి కూడా ఎకరా స్థలం, రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వైశ్య సామాజిక వర్గానికి భవనం కోసం ఎకరా స్థలాన్ని కేటాయించారు.

## మధిర వచ్చిన ఆర్.నారాయణ మూర్తి

మధిర, అక్టోబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: మధిర వచ్చిన ప్రముఖ అభ్యదయ భావాలుగల సినీ హీరో ప్రజా కళాకారుడు నారాయణ మూర్తిని స్థానిక కార్యాలయం రైతు అన్న సినిమా విడుదల కార్యక్రమం సందర్భంగా మీట్ ఏర్పాటులో సామాజిక సేవకుడు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య మర్యాద పూర్వక ముగా కలిసినారు ఈ సందర్భంగా బెజవాడ రవి శీలం నర్సింహారావు కొండయ్య చేస్తున్న సామాజిక కార్యక్రమం లు నారాయణ మూర్తిగార్కి వివరించారు అనంత్ర కొండయ్య ఏర్పాటు చేసిన ఎయిడ్స్ చిత్ర ప టం ఆయన ఆవిష్కరించారు కళాకారులూ బాబుల మరియు ఆంధ్రపజ నాట్య మండలి కళా కారులు పాల్గొన్నారు.




## కెవిపిఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించాలి : కెవిపిఎస్ మండల కార్యదర్శి గారపాటి రమేష్ పిలుపు



బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి ఒకటో తేదీ అక్టోబర్ : 1998 అక్టోబర్ రెండో తారీకున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలుగు రాష్ట్రాలలో దళితుల సమస్యల పరిష్కారం కోసం, ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలతో ఏర్పడింది. ఆ లక్ష్య సాధనలో ఉమ్మడి రాష్ట్రంలో దళిత సమస్యలపై అంటరానితనం, కులవివక్ష రూపాలపై సర్వేలు నిర్వహించి వివక్షత రూపాలను వెలికి తీసి ప్రభుత్వాలకు నివేదించి, పట్టించుకోని ప్రభుత్వంపై ఉద్యమ పోరాటాలు నిర్వహించిన ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటైంది. కెవిపిఎస్ ను కలుపుకొని జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్రంలో పర్యటించి అనేక వివక్ష రూపాలను రూపు మాపటం కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ 104 సిఫారసులను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ సిఫారసులు అమలులో చిత్తశుద్ధి లేదు. ఒకటి రెండు సిఫారసులను మాత్రమే అమలు చేస్తున్నారుకెవిపిఎస్ ఆవిర్భావం నుంచి 22 సంవత్సరాలుగా పోరాడి దళితుల పక్షాన కొన్ని చట్టాలను సాధించింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేయడం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకురావడం, దళితులకు స్మశానవాటికలు నిర్మించాలని 1235 జీవోను తీసుకురావటం, రాష్ట్రంలో దళితుడికి రాజ్యాంగ హక్కు ఎక్కడ నిరాకరించబడిన అక్కడ కెవిపిఎస్ దళితుల పక్షాన నిలబడి అన్యాయాలపై ప్రశ్నిస్తున్నది. ప్రభుత్వాలు రాజ్యాంగ పరంగా దళితులకు అందాల్సిన హక్కులు, చట్టాలను అమలు చేయడం లేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం అనేక హామీలు ప్రకటించింది. ముఖ్యమంత్రిని చేస్తానని, మూడెకరాల భూమి ఇస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇస్తానని, ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లు 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీలు స్వయం ఉపాధి కల్పన చేస్తామని మాయ మాటలు చెప్పడం జరిగింది. 1, 2 శాతంకూడా అమలు కాలేదు రాష్ట్రంలో దొరల పాలన భూస్వామ్య పెత్తందారి చర్యలతో అనేక దౌర్జన్యాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ప్రైవేటీకరణ విధానాలతో దళితుల రిజర్వేషన్లను తొలగించి ప్రభుత్వ రంగమే లేకుండా కుట్రలు పన్నుతున్నది. కాబట్టి రాబోయే రోజుల్లో సామాజిక న్యాయ సాధన కోసం, రాజ్యాంగ రక్షణ కోసం, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టే విధంగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఉద్యమాలు బలంగా నిర్వహించాలని అందుకు కెవిపిఎస్ ఉద్యమం లో దళితులు కదిలి పోరాడాలని కెవిపిఎస్ మండల అధ్యక్షులు మంద సత్యానందం కార్యదర్శి గార్లపాటి రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కర్లకుంట నరేష్ మాజీ ఎంపీపీ జడ్పిటిసి కొమ్ము శ్రీనివాసరావు తిరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# 'కొండ పొలం' సెన్సార్ పూర్తి..!




పంజా వైష్ణవ్ తేజ్ - రకుల్ ప్రీత్ సింగ్ జంటగా నటిస్తోన్న తాజా చిత్రం "కొండ పొలం". క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రాజీవ్ రెడ్డి - జె. సాయి బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇది అటవీ నేపథ్యంలో సాగే అడ్వెంచర్ మూవీ. అక్టోబరు 8న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుసుకురానున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించారు.'కొండ పొలం' చిత్రానికి సెన్సార్ బోర్డ్ వారు క్లీన్ 'యూ' (%ఖ%) సర్టిఫికేట్ జారీ చేసినట్లు దర్శకనిర్మాతలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్టర్ ని వదిలారు. ఇందులో వైష్ణవ్ తేజ్ గొర్రెల కాపరి గెటప్ లో భుజం మీద కంబలి.. చేతిలో కర్ర పట్టుకుని నిలబడి ఉన్నాడు. బ్యాగ్రౌండ్ లో ఓ సింహం కనిపిస్తోంది. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్ - 'ఓబులమ్మ' 'శ్వాసలో' పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల వచ్చిన థియేట్రికల్ ట్రైలర్ మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోతోంది.ట్రైలర్ ని బట్టి చూస్తే 'కొండ పొలం' లో ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ లు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. కానీ ఇప్పుడు ఈ చిత్రానికి 'యూ' సర్టిఫికెట్ రావడంతో క్రిష్ ఇందులో యాక్షన్ ని కూడా చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేసినట్లు అర్థం అవుతోంది. సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి రాసిన 'కొండ పొలం' నవల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. బిబో శ్రీనివాస్ సమర్పిస్తున్న ఈ మూవీ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతోంది. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమాటోగ్రఫీ అందించగా.. రాజ్ కుమార్ గిబ్సన్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. శ్రవణ్ కటికనేని దీనికి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి చంద్ - కోట శ్రీనివాసరావు - నాజర్ - అన్నపూర్ణ - హేమ - ఆంథోనీ - రవి ప్రకాష్ - రచ్చ రవి - మహేష్ విట్టా - ఆనంద్ విహారి తదితరులు ఇతర పాత్రలు పోషించారు. 'ఉప్పెన' వంటి సూపర్ హిట్ తర్వాత వైష్ణవ్ తేజ్ నుంచి వస్తున్న "కొండ పొలం" సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# మలయాళ 'మాస్ట్రో' కూడా డైరెక్ట్ రిలీజ్






బాలీవుడ్ మూవీ అంధాదున్ సూపర్ హిట్ అయిన విషయం తెల్సిందే. ఆ సినిమాను తెలుగు లో మాస్ట్రో గా విడుదల చేసిన విషయం తెల్సిందే. నితిన్ మరియు నభా నటేష్ జంటగా తమన్నా ముఖ్య పాత్రలో నటించిన మాస్ట్రో ను డైరెక్టర్ ఓటీటీ ద్వారా విడుదల చేయడం జరిగింది. మాస్ట్రో కు మంచి స్పందన వచ్చింది. నితిన్ నటనతో పాటు తమన్నా నటనకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. తెలుగు అంధాదున్ కు మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు మలయాళంలో రీమేక్ అయిన అంధాదున్ పై ఆసక్తి నెలకొంది. మలయాళ అంధాదున్ ను భ్రమం అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్దం అయ్యారు.మలయాళం రీమేక్ లో హీరోగా పృథ్వీ నటించగా మమతా మోహన్ దాస్ ఇక్కడ తమన్నా కనిపించిన పాత్రలో కనిపించబోతుంది. గుడ్డి వాడి పాత్రలో నితిన్ మంచి నటనతో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు మలయాళంలో పృథ్వీ ఆ పాత్రను ఎలా చేస్తాడా అంటూ ఆసక్తిగా చూస్తున్నారు. నటుడిగా పలు విభిన్న పాత్రలను చేసిన పృథ్వీ ఈ సినిమాతో తనలోని నటుడిని మరింతగా వెలికి తీస్తాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం రీమేక్ కు సంబంధించిన చివరి దశ పనులు జరుగుతున్నాయని.. త్వరలోనే విడుదల చేస్తామని మేకర్స్ చెబుతున్నారు.భ్రమం ను అమెజాన్ లో డైరెక్ట్ రిలీజ్ చేయబోతున్నారు. కేరళలో థియేటర్లు ఇంకా పూర్తి స్థాయిలో ఓపెన్ లేవు. కనుక ఓటీటీ ద్వారా విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. అమెజాన్ వారు ఈ సినిమాను భారీ మొత్తంకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. అక్టోబర్ 7వ తారీకున ఈ సినిమా అమెజాన్ లో స్ట్రీమింగ్ అవ్వబోతుంది. హీరోయిన్ గా రాశి ఖన్నా నటించగా రవి కే చంద్రన్ దర్శకత్వం వహించాడు. మాస్ట్రో ఎలా అయితే ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చాడో ఇప్పుడు భ్రమం కూడా ఓటీటీ ద్వారానే విడుదల కాబోతుంది.

# 'పుష్ప' శ్రీవల్లిపై సోషల్ మీడియా ట్రోల్స్



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప సినిమా నుండి తాజాగా హీరోయిన్ రష్మిక మందన్న ఫస్ట్ లుక్ రివీల్ అయ్యింది. శ్రీవల్లి అనే మాస్ రఫ్ పాత్రలో రష్మిక కనిపించబోతుంది. రష్మిక మాస్ గా కనిపించబోతున్నట్లుగా మొదటి నుండే సమాచారం ఉంది. అల్లు అర్జున్ లుక్ తర్వాత రష్మిక పాత్ర లుక్ ను చాలా మంది ఇదే తరహాలో ఊహించుకున్నారు. మొదటి సారి పూర్తి స్థాయి మాస్ పాత్రలో ఆమె కనిపించబోతుంది అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకు పుష్ప శ్రీవల్లి లుక్ వచ్చేసింది. అంతా అనుకున్నట్లుగానే రష్మిక లుక్ ఉంది. రష్మిక ఖచ్చితంగా ఈ పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే నమ్మకంను అభిమానులు మరియు ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు. ఈ లుక్ లో ఆమె దిబెస్ట్ అనడంలో సందేహం లేదు. కాని దర్శకుడు సుకుమార్ ఈ స్టిల్ కాకుండా మరేదైనా స్టిల్ ను ఫస్ట్ లుక్ గా విడుదల చేసి ఉంటే బాగుండేది అంటూ ఆమె అభిమానులు మరియు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.పుష్ప శ్రీవల్లి లుక్ బాగుంది కాని.. ఆమె ను చూపించిన విధానం సరిగా లేదని కొందరు అంటున్నారు. మాస్ పాత్ర కాబట్టి సీట్టింగ్ లుక్ అయితేనే మాస్ గా ఉంటుంది అనుకుని సుకుమార్ ఈ ఫోజ్ లో ఆమె ఫొటోను విడుదల చేసి ఉంటాడు. కాని రష్మిక లుక్ బాగున్నా ఆమె కూర్చున్న విధానం సరిగా లేదని.. రంగస్థలం సినిమా నుండి సమంత ఫస్ట్ లుక్ వచ్చిన సమయంలో అంతా కూడా వావ్ అన్నారు. ఆ రేంజ్ లో ఉంటుందని ఆశిస్తే లుక్ విషయం పక్కన పెడితే ఆమె గ్లామర్ చూపించక పోవడంతో పాటు కాస్త ఎబెట్టుగా ఉన్న స్టిల్ ను విడుదల చేశారు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట రష్మిక సిట్టింగ్ పొజీషన్ గురించి ఎవరికి వచ్చినట్లుగా వారు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. రంగస్థలం రంగమ్మత్త ఫస్ట్ లుక్ తరహాలో అయినా కూర్చిన కాస్త మాసీ లుక్ తో రష్మిక ఉన్నట్లయితే బాగుండేది అంటూ కొందరు సినీ అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో పుష్ప సినిమా తాలూకు రష్మిక మందన్న లుక్ విషయంలో ట్రోల్స్ వస్తున్నాయి.అల్లు అర్జున్ మాస్ లుక్ కు రష్మిక మాస్ లుక్ సరిగ్గా సెట్ అయినట్లుగా అనిపిస్తుంది. ఇద్దరి కాంబోను ఎప్పుడెప్పుడు వెండి తెరపై చూస్తామా అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. రామ్ చరణ్ మరియు సమంతల ను రంగస్థలంలో మాస్ లుక్ అయినా రఫ్ లుక్ అయినా కూడా చాలా అందంగా కన్విన్సింగ్ గా చూపించాడు. కనుక ఖచ్చితంగా పుష్ప లోని ఈ జంట కూడా ఖచ్చితంగా అభిమానులను అలరించే విధంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట పుష్ప కు సంబంధించిన శ్రీవల్లి ఫొటోలను మీమ్స్ గా క్రియేట్ చేసి కొందరు నవ్వులు పూయిస్తుంటే మరి కొందరు మాత్రం వల్గర్ గా రష్మిక మందన్నా ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పుష్ప పార్ట్ 1 ను డిసెంబర్ లో విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అతి త్వరలోనే మరోసారి విడుదల తేదీపై మరింత స్పష్టత ఇస్తారేమో చూడాలి.

# బాండ్ కోసం వీకెండ్ భారీ బుకింగ్స్



కరోనా కారణంగా ఇండియన్ బాక్సాఫీస్ భారీ సంక్షోభంలో ఉంది. సౌత్ లో కాస్త పర్వాలేదు అన్నట్లుగా ఉన్నా ఉత్తరాదిన మాత్రం పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ థియేట్లరు ఇంకా పూర్తి స్థాయిలో తెరుచుకోలేదు. కరోనా భయం ఇంకా ఉంది. సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో సినిమాల సందడి ఇప్పుడిప్పుడే మొదలు అయ్యింది. తెలుగు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల అవుతున్నాయి. ఈ సమయంలో కొన్ని డబ్బింగ్ సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్దకు వస్తున్నాయి. ఈసమయంలో చాలా పెద్ద సినిమాలను.. సూపర్ హిట్ టాక్ దక్కించుకున్న సినిమాలను మాత్రమే జనాలు పట్టించుకుంటున్నారు. ఈ సమయంలో హాలీవుడ్ సినిమా తెలుగు వర్షన్ కు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ఉండటం చర్చనీయాంశంగా మారింది.హాలీవుడ్ బాండ్ మూవీ 'నో టైమ్ టు డై' పై ప్రపంచ వ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. గత ఏడాదిలోనే ఈ సినిమా విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కరోనా కారణంగా వాయిదా వేస్తూ వచ్చారు. వేల కోట్ల వసూళ్ల టార్గెట్ తో విడుదల అయిన నో టైమ్ టు డై ఇండియాలో కూడా సాధ్యమైనన్ని ఎక్కువ థియేటర్లలో విడుదల చేయడం జరిగింది. సౌత్ లో అత్యధికంగా థియేటర్లలో విడుదల అయినట్లుగా తెలుస్తోంది. నేడు విడుదల అయిన ఈ సినిమాకు బుకింగ్స్ నార్మల్ గా ఉన్నాయి. కాని వీకెండ్స్ అయిన శని మరియు ఆదివారాల్లో భారీగా ఉన్నట్లుగా ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు.బాండ్ అభిమానులు పెద్ద ఎత్తున ఉంటారు. జేమ్స్ బాండ్ సినిమా అనగానే కళ్లు మూసుకుని చూడాలి.. చూసేయాలి అనుకునే వారు చాలా మంది ఉంటారు. వారు అంతా కూడా వీకెండ్స్ లో నో టైమ్ టు డై సినిమాను వెండి తెరపై ఆస్వాదించేందుకు ఇప్పటికే టికెట్స్ ను బుక్ చేసుకోవడం జరిగింది. బాండ్ అభిమానుల క్యూలతో సినిమా థియేటర్లు కళ కళలాడబోతున్నాయి. బుకింగ్ ద్వారానే భారీ మొత్తంలో కలెక్ట్ చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. టాక్ తో సంబందం లేకుండా బాండ్ సినిమాకు వేల కోట్ల వసూళ్లు నమోదు అవ్వడం చాలా కామన్ విషయం. తెలుగు రాష్ట్రాల నుండి కూడా పదుల కోట్లలో వసూళ్లు ఉంటాయని అంచనా.

# వరుణ్ తేజ్ వెనక్కు తగ్గుతున్నాడా..?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా "గని". బాక్సింగ్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు మంచి స్పందన తెచ్చుకున్నాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2021 దీపావళి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ ను మరో నెల వాయిదా వేసుకోవాలని భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది.వాస్తవానికి 'గని' చిత్రాన్ని జులై 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేశారు. అయితే కరోనా సెకండ్ వేవ్ పరిస్థితుల్లో పోస్ట్ పోన్ అయింది. పరిస్థితులు చక్కబడటంతో దీపావళి సందర్భంగా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. కానీ ఇప్పుడు ఈ సినిమాని డిసెంబర్ 3వ తేదీకి రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.'గని' వరుణ్ తేజ్ కెరీర్ లో వస్తున్న ఈ 10వ సినిమా. ఇందులో ప్రొఫెషనల్ బాక్సర్ గా కనిపించడానికి వరుణ్ భారీ వర్కౌట్స్ చేసి పర్ఫెక్ట్ ఫిజిక్ ని మెయింటైన్ చేస్తూ వచ్చాడు. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ సైఈ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఉపేంద్ర - సునీల్ శెట్టి - జగపతిబాబు - నవీన్ చంద్ర ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో రెనసాన్స్ పిక్చర్స్ - అల్లు బాబీ కంపెనీ పతాకాలపై అల్లు బాబీ - సిద్ధు ముద్ద సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జార్జ్ సి విలియమ్స్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవీందర్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. అబ్బూరి రవి ఈ సినిమాలో డైలాగ్స్ రాస్తున్నారు. హాలీవుడ్ స్టంట్ మాస్టర్స్ లార్నెల్ స్టోవల్ - వ్లాడ్ రింబర్గ్ ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేశారు. 'ఎఫ్ 2' 'గద్దలకొండ గణేష్' వంటి వరుస విజయాలు తర్వాత వరుణ్ తేజ్ నటిస్తున్న "గని" సినిమా ఎలాంటి సక్సెస్ అవుతుందో చూడాలి.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989